సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 17 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 290/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## డీఎస్సీ అభ్యర్థులు

# గోల్డెన్ ఛాన్స్..

**కోచింగ్‌తో పాటు స్టయిఫండ్..**

**ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతోన్న వారికి ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించడంతో పాటు కోచింగ్ ఉన్నన్ని రోజులు స్టయిఫండ్ కూడా ఇవ్వనున్నారు. ఇందులో భాగంగానే 26 జిల్లా కేంద్రాల్లో ఉన్న బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది..**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం ఇచ్చింది బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇస్తోంది. శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకంగా మెగా డీఎస్సీ నిర్వహణపై సంతకం చేసిన సిఎం చంద్రబాబు 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలని ..2వ పేజీలో

# మరో ముందడుగు..!!

## రైతులకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం..

## ఖాతాల్లో డబ్బులు జమ.. ఎప్పుడంటే?


తాము రైతు సంక్షేమ ప్రభుత్వమని పదేపదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తూ రూ.18 వేల కోట్లను రైతు ఖాతాలోకి జమ చేసింది ప్రభుత్వం..ఇక రైతులకు ఇచ్చిన హామీలలో మరో ముఖ్యమైన హామీ వరి కొనుగోలుకి రూ. 500 బోనస్ చెల్లించడం.. దానికి సంబంధించి నవంబర్ 16న మరో అడుగు ముందుకు పడింది. సుమారు కోటి రూపాయలకు పైగా బోనస్ చెక్కులపై సివిల్ సప్లై శాఖ సంతకాలు చేసి జారీ చేసింది. 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి 500 బోనస్ డబ్బులు చేరనున్నాయి. ఈనెల 11న శాంపిల్‌గా ఓ రైతు ఖాతాలోకి రూ.500 బోనస్ చొప్పున రూ.30,000 లను ట్రాన్స్‌ఫర్ చేసింది. అకౌంట్లకు డబ్బులు జమ అయినట్టుగా రైతు మొబైల్ కి మెసేజ్ కూడా వచ్చింది. దీంతో శనివారం సుమారు కోటి రూపాయలకు పైగా చెక్కులపై సివిల్ సప్లై శాఖ సంతకం చేసింది. ప్రతి క్వింటాకు 500 చొప్పున రైతుల అకౌంట్లోకి జమ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే బోనస్ చెల్లించటానికి ఒక ప్రాసెస్ ఉంటుందని సన్న రకాల వరి కొనుగోలు చేశాక దానికి సంబంధించిన డేటా ప్రభుత్వానికి చేరిన తర్వాత దాని నుంచి ఒక ప్రాసెస్ ప్రకారం రైతుల ఖాతాల్లోకి ఎంత డబ్బు చేరాలనే సమాచారం పూర్తిగా సేకరించడానికి నాలుగు నుంచి ఆరు రోజుల సమయం పడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రెస్‌మీట్లో ప్రకటించారు. ఒక్కసారి ప్రభుత్వం వద్దకు సమాచారం వచ్చిన వెంటనే 500 బోనస్‌ను రైతు ఖాతాలోకి రిలీజ్ చేయడం జరుగుతుందని ప్రభుత్వం రిలీజ్ చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లోకి ఆ డబ్బులు చేరుతాయని ప్రకటించింది. దాని ప్రకారమే ఈ ఖరీఫ్ సీజన్‌కి నవంబర్ 16న రైతు ఖాతాల్లోకి డబ్బులను ప్రభుత్వం జమ చేయడం ప్రారంభించింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతు భరోసాకి సంబంధించి కూడా ప్రభుత్వం తొందర్లో రైతులకు శుభవార్త చెబుతామంటుంది. రైతు భరోసాకి సంబంధించి విధివిధానాలు రూపొందించటానికి ఇప్పటికి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో సబ్ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే డిసెంబర్ 9 నాటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది



పూర్తవుతున్న నేపథ్యంలో ఈలోగా రైతు భరోసాకు సంబంధించి కూడా ఒక నిర్ణయం తీసుకుని ఏడాదికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చే ప్రకటన చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా తెలుస్తోంది. దాంతో పాటుగా ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ విడుదల చేసిన నేపథ్యంలో రెండు లక్షల పైబడిన రుణమాఫీకి సంబంధించి కూడా ఈ డిసెంబర్ 9 లోగా మరో 10 వేల కోట్లు విడుదల చేయాలన్న ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్టుగా సమాచారం. ఇప్పటికే 2 లక్షల లోపు రుణమాఫీ, డిసెంబర్ 9లోగా 2 లక్షల పైబడిన వాళ్లకి రుణమాఫీ, రైతు భరోసాపై తొందర్లో నిర్ణయంతో పాటు ఆరు గారంటీలలో మాటిచ్చినట్టుగా సన్నాలకు 500 బోనస్ ఇస్తూ మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని కాంగ్రెస్ మరోసారి చెప్పే ప్రయత్నం చేస్తుంది.



**ఈరోజు నుంచి వరి కొనుగోలుకి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 బోనస్ చెల్లించనుంది. సుమారు కోటి రూపాయలకు పైగా బోనస్ చెక్కులపై సివిల్ సప్లై శాఖ సంతకాలు చేసి జారీ చేసింది.**



## తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా

# వదిలేస్తారా?

2లో

**సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి...**

- కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే ఎన్నికల్లో పోటీకి అర్హత
- వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు
- మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది..: సీఎం చంద్రబాబు

**ఢిల్లీ:** సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడి తల్లి, చెల్లిపైన వారి పార్టీ నాయకులే అసభ్యకర పోస్టులు పెడుతున్నారన్నారు. ఢిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ప్రజల కోసం పనిచేసి అక్రమ కేసులకు గురికావడం తనను బాధించిందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు వేధించారు.. చేయని తప్పునకు శిక్ష అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎక్కడా నిరాశకు గురికాలేదు, ధైర్యం కోల్పోలేదన్నారు. 53 రోజుల జైలు జీవితం.. మరింత పట్టుదల పెరిగేలా చేసిందని, ఆ పట్టుదలను ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని చంద్రబాబు చెప్పారు.

**సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి...** "సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయి. వ్యక్తిత్వ హననం జరుగుతోంది. మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. మమ్మల్ని మాత్రమే కాదు.. సొంత తల్లి, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తున్న వాళ్లని ఏం చేయాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదు అంటే ఎలా? సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై తీవ్ర

## తండ్రి మరణంతో పుట్టెడు దుఃఖంలో

# నారా రోహిత్..

**దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పిన చంద్రబాబు**




ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు సోదరుడు, నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన శనివారం (నవంబర్ 16) తుది శ్వాస విడిచారు. దీంతో నారా, నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానులు, టీడీపీ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు.

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం (నవంబర్ 16) తుదిశ్వాస విడిచారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం (నవంబర్ 16) తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్త తెలియగానే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తమ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుని హైదరాబాద్ వచ్చేశారు. రామ్మూర్తి నాయుడికి నివాళులు అర్పించారు. ఈ విషాద వార్త తెలియగానే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తమ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుని హైదరాబాద్ వచ్చేశారు. రామ్మూర్తి నాయుడికి నివాళులు అర్పించారు. ఇక రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో అతని కుమారులు హీరో నారా రోహిత్, గిరీశ్ శోక సంద్రంలో మునిగిపోయారు. ముఖ్యంగా తండ్రి భౌతిక కాయాన్ని చూసి నారా రోహిత్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఇక రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో అతని కుమారులు హీరో నారా రోహిత్, గిరీశ్ శోక సంద్రంలో మునిగిపోయారు. ముఖ్యంగా తండ్రి భౌతిక కాయాన్ని చూసి నారా రోహిత్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఇది గమనించిన చంద్ర బాబు రోహిత్, గిరిశ్ లను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ధైర్యం చెప్పారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరలవుతున్నాయి. ఇది గమనించిన చంద్ర బాబు రోహిత్, గిరిశ్ లను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ధైర్యం చెప్పారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరలవుతున్నాయి. రామ్మూర్తి నాయుడి భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం నారావారిపల్లెకు తరలించనున్నారు. ఆదివారం (నవంబర్ 17) అక్కడే అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం ఉంది. రామ్మూర్తి నాయుడి ..2వ పేజీలో



## సీఎం చంద్రబాబు సోదరుడు

## నారా రామ్మూర్తి నాయుడు

# కన్నుమూత

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు.. శనివారం మధ్యాహ్నం నారా రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు.. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి, హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మరణించడంతో నారా కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ..2లో..

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు



# సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూత

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు.. శనివారం మధ్యాహ్నం నారా రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు.. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి, హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మరణించడంతో నారా కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.**


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, టాలీవుడ్ హీరో నారా రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు.. శనివారం మధ్యాహ్నం నారా రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు.. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి, హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మరణించడంతో నారా కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రామ్మూర్తి నాయుడు శనివారం మధ్యాహ్నం 12.45 లకు మృతిచెందినట్లు ఏఐజీ వైద్యులు ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వైద్యులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. కాగా.. శనివారం ఉదయం నారా రామ్మూర్తి నాయుడు ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో నారా, నందమూరి, దగ్గుబాటి కుటుంబసభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్ని



కార్యక్రమాలను రద్దు చేసుకుని హుటాహుటిన హైదరాబాద్ కు చేరుకున్నారు. ఆసుపత్రికి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర పర్యటనను రద్దు చేసుకుని.. ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ కు పయనమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు ఢిల్లీతోపాటు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉంది.. ఈ క్రమంలో సోదరుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని. హైదరాబాద్‌కు బయల్దేరారు. 1994-1999 మధ్య చంద్రగిరి %మీూా%గా చేసిన రామ్మూర్తి నాయుడు 1952లో జన్మించారు రామ్మూర్తినాయుడు. నారా కర్జూర నాయుడు, అమ్మన్నమ్మ దంపతుల రెండో కుమారుడు. రామ్మూర్తి నాయుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు నటుడు రోహిత్, మరొకరు నారా గిరీష్. 1994లో రామ్మూర్తి నాయుడు చిత్తూరు జిల్లా చంద్రగిరి అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది 1999 వరకు ప్రజలకు సేవలందించారు. రెండోసారి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆయన అనారోగ్యంతో రాజకీయాల నుంచి విరామం తీసుకున్నారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు రామ్మూర్తినాయుడు. ఈ క్రమంలోనే నవంబర్ 14న కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ఈ క్రమంలోనే రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు అందరూ ఆసుపత్రికి చేరుకుంటున్నారు.

### తండ్రి మరణంతో పుట్టెడు దుఃఖంలో

# నారా రోహిత్..




భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం నారావారిపల్లెకు తరలించనున్నారు. ఆదివారం (నవంబర్ 17) అక్కడే అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం ఉంది. ఇటీవల నారా రోహిత్ ఎంగేజ్మెంట్ జరిగింది. నటి సిరి లెల్లతో త్వరలో వివాహబంధంలోకి అడుగు పెట్టుందుకు రోహిత్ రెడీ అయ్యాడు. ఇలాంటి సమయంలో అతని ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇటీవల నారా రోహిత్ ఎంగేజ్మెంట్ జరిగింది. నటి సిరి లెల్లతో త్వరలో వివాహబంధంలోకి అడుగు పెట్టుందుకు రోహిత్ రెడీ అయ్యాడు. ఇలాంటి సమయంలో అతని ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి..

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలకలం

**అడవుల్లో ఉండాల్సిన పులులు జన సంచారంలోకి వస్తున్నాయి. తాజాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద పులి సంచారం కలకల రేపుతోంది. రెండు రోజులుగా పులి సంచరం ఎక్కువైనట్లు ప్రజలు చెబుతున్నారు. దీంతో అక్కడి ప్రజల కంటి మీద కునుకు లేకుండా అయ్యింది..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావాసులకు పెద్దపులి కంటి మీద కనుకు లేకుండా చేస్తోంది. నిన్న నిర్మల్ జిల్లాలో సంచారం ఆ ప్రాంతవాసులను భయాందోళనకు గురిచేస్తే.. ఇవాళ మంచిర్యాల జిల్లాలో మరోసారి కలకలం రేపుతోంది . మంచిర్యాల జిల్లా మందమర్రి



మండలం శంకర్ పల్లి శివారు కేకే-5 గని సమీపంలో పెద్దపులి సంచరించడం కలకలం రేపింది. కేకే-5 గని సమీపంలో పంప్ దగ్గర మహారాష్ట్ర నుంచి పత్తి ఏరడానికి వచ్చిన వలస కూలీలు గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. దారి వెంట వెళ్తున్న పెద్దపులిని చూసి వలస కూలీలు ఒక్కసారిగా కేకలు వేశారు. శంకర్ పల్లి నుంచి చతలాపూర్ అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లు వారు చెప్తున్నారు. పెద్దపులి సంచారంతో వలస కూలీలు ఆందోళన చెందుతున్నారు. కాగా కేకే-5 గని శివారులో పెద్దపులి సంచారం కనిపించినట్లు ప్రజలు చెబుతున్నారు. శంకర్‌పల్లి దగ్గర కూలీలకు పెద్దపులి కనిపించింది. చతలాపూర్ అటవీ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్లు అధికారులు సైతం గుర్తించారు. ఇక శుక్రవారం నిర్మల్ జిల్లా పెంబి మండలంలో పులి సంచారం కలకలం రేపింది. పులి సంచారంతో పెంబితండా శివారు ప్రాంతాలు వణికిపోతున్నాయి. పెంబితండా శివారులో అటవీ శాఖ అధికారులు పులి పాదముద్రలు గుర్తించారు. పశువుల మందపై పులి దాడి చేసింది. పెంబితండా శివారు గ్రామాల్లో అటవీశాఖ అధికారులు దప్పు చాటింపు చేయించారు. రెండు రోజులు అడవి, పొలాల్లోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీచేశారు.

### తెలంగాణ సీఎం రేవంత్ వాహనంలో

# మహారాష్ట్ర పోలీసుల తనిఖీలు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేదు అనుభవం ఎదురయ్యింది. చంద్రపూర్ నియోజకవర్గం గుగూస్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్తున్న సందర్భంలో మహారాష్ట్ర పోలీసులు రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ప్రతి పార్టీ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. సీఎం రేవంత్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేయడం హాట్ టాపిక్ గా మారింది మహారాష్ట్రలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా ఎన్నికల సభలో పాల్గొనేందుకు శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో నాగ్ పూర్ కు చేరుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడి నుంచి చంద్ర పూర్ లోని గుగూస్ లో ఏర్పాటు చేసిన సభకు రోడ్డు మార్గంగా వెళ్తున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆపి పోలీసులు తనిఖీలు చేశారు. పోలీసులు తనిఖీ జరుగుతున్నంత సేపు సీఎం రేవంత్ రెడ్డి వాహనం లోనే కూర్చున్నారు. పోలీసులకు పూర్తిగా సహకరించారు సీఎం. ఎన్నికల సమయంలో వాహన తనిఖీలు సహజమే అయినా.. సీఎం స్థాయి వ్యక్తులను ఆపి తనిఖీ చేయడం అరుదుగా జరుగుతుంది. అనంతరం చంద్రాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు మాట్లాడుతున్నారు ఇవాళ, రేపు మహారాష్ట్రలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో మూడు రోజులే మిగిలి ఉంది. ఎన్నికల ప్రచార గడువు ఈ నెల 18 సాయంత్రంతో ముగియనుండగా.. 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచార ఘట్టం తుది అంకానికి చేరడంతో అగ్రనేతలంతా మహారాష్ట్ర ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎన్నికల సంఘం అధికారులు సైతం ఎక్కడికక్కడ తనిఖీ చేస్తున్నారు.

# డీఎస్సీ అభ్యర్థులు గోల్డెన్ ఛాన్స్..

### కోచింగ్‌తో పాటు స్టైయిఫండ్..

**(మొదటిపేజి తరువాయి)** నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేంద్రాల ద్వారా డీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యే వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు ఆర్థిక సహకారం ఇస్తూ, సబ్జెక్టుల వారీగా నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణివ్వాలని నిర్ణయించారు.

**శిక్షణా సమయంలో స్టైయిఫండ్..** బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించారు. వీరితో పాటు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు మరో 10 శాతం సీట్లు కేటాయించారు. 2 నెలల పాటు సాగనున్న ఈ ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో అభ్యర్థులకు నెలకు రూ. 1500 రూపాయి చొప్పున స్టయి ఫండ్ ఇవ్వనున్నారు. అలాగే మెటీరియల్ కోసం అదనంగా మరో 1000 రూపాయలు ఇవ్వనున్నారు.

**త్వరలోనే ఆన్‌లైన్‌లో కూడా..** ఆఫ్ లైన్ తో పాటు ఆన్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. ఆఫ్ లైన్ లో అవకాశం లభించని వారితో పాటు ఆసక్తి చూపిన వారందరికీ ఆన్ లైన్ లోనూ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందిస్తున్నారు. ఈ వెబ్ సైట్ లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తారు. క్లాసులతో పాటు పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నారు. బీఈడీ అర్హతతో పాటు టెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇస్తారు. ఆన్ లైన్ అభ్యర్థులకు తమకు వీలున్న సమయాల్లో క్లాసులు వినే అవకాశం కలిగేలా వెబ్ సైట్ ను రూపొందిస్తున్నారు.

# తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా వదిలేస్తారా?

**(మొదటిపేజి తరువాయి)** స్థాయిలో చర్చ జరగాలి. సామాజిక మాధ్యమాల్లో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రభాగాన నంబర్ వన్‌గా ఉండాలనేది లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్టు ఇచ్చాను. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వృద్ధి చెందింది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నాం. దీని ద్వారా ప్రజలకు చేరువగా, సులువుగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది మా లక్ష్యం. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి. ఏఐ, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు.

**కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే ఎన్నికల్లో పోటీకి అర్హత**

ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.

**వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు**

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించింది. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుంది. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోంది. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు.

**మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది..** ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది" అని చంద్రబాబు అన్నారు.

# రౌడీ కోతులు - కేడీ కుక్కలు...

### వణికిపోతున్న ఆ ఊరు

**ఆ ఊరిని కుక్కలు, కోతులు ఏలేస్తున్నాయి. ప్రాంతాల వారీగా పంచుకుని జనాలను భయపెడుతున్నాయి. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. ఆ డీటేల్స్ తెలుసుకుందాం పదండి...**

ఆ ఊళ్లో జనం కంటే ఎక్కువగా కోతులు, కుక్కలే దర్శనమిస్తున్నాయి దీంతో జనం బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు అలాగని ఇంట్లో కూర్చుంటే కోతుల బెడద




అక్కడ కూడా తప్పడం లేదు వందల కోతులు మందలు మందలుగా గ్రామంలోకి వచ్చి పడటంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు వచ్చిన కోతులు జనాల మీదకు ఎగబడుతూ రౌడీయిజం చేస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు అందినకాడికి ఆహారపదార్థాలు ఎత్తుకెళ్లిపోతున్నాయట.. దీనికి తోడు కుక్కలు కూడా వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నాయి పంచాయతీ అధికారులకు కూడా కోతులు, కుక్కల బెడదను తప్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు ప్రకాశంజిల్లా యర్రగొండపాలెంలో కోతులు, కుక్కల బెడదతో ప్రజలు సతమతమవుతున్నారు జనం ఇళ్ల నుంచి ఒంటరిగా బయటకు రావాలంటే బెదిరిపోతున్నారు ముఖ్యంగా చిన్నారులను ఒంటరిగా ఎవరూ బయటకు పంపడం లేదు పనుల కోసం బయటకు వస్తే వీధుల్లో, రహదారుల్లో కుక్కలు, కోతులు దాడి చేస్తాయని హడలిపోతున్నారు ఒకటి రెండు కాదు వందల సంఖ్యలో కోతులు వీధుల్లో తిరుగుతూ ప్రజలపైకి వస్తున్నాయి అటవీ ప్రాంతాలలో ఉండాల్సిన కోతులు నివాస ప్రాంతాలకు వచ్చి ఇళ్లలో బీభత్సం చేస్తున్నాయని, తరిమేందుకు ప్రయత్నిస్తే దాడులకు తెగబడుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు%ఔ% గతంలో ఇదే విధంగా కోతులు పెద్ద సంఖ్యలో గ్రామంలోకి రావడంతో పంచాయతీ సిబ్బంది కొండముచ్చులను తీసుకొచ్చి కోతులను గ్రామం నుంచి తరిమేశారు.. గత నాలుగు రోజుల నుండి తిరిగి కోతుల గుంపు రావడంతో సమస్య మళ్ళీ మొదటికొచ్చింది%ఔ% ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉంది%ఔ% ఒక వైపు కోతుల బెడదతో సతమతమవుతుంటే మరో వైపు వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాన్ని హడలెత్తిస్తున్నాయి%ఔ% ఇప్పటికే పలు చోట్ల కుక్కలు కరుస్తున్నాయని జనం పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు%ఔ% ప్రమాదకర పరిస్థితులు ఏర్పడి ప్రజల ప్రాణాలమీదకు రాకముందే గ్రామంలో కోతులు, కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు. యర్రగొండపాలెం సమీపంలో ఉన్న అటవీప్రాంతం నుంచి వచ్చే కోతులే కాకుండా ఎక్కడెక్కడో పట్టుకున్న కోతులను కూడా తీసుకొచ్చి ఇక్కడ వదిలిపెడుతున్నారు%ఔ% దీంతో వీటి సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది%ఔ% ప్రస్తుతం మందలు మందలుగా ఉన్న కోతులను సమీపంలోని అటవీప్రాంతంలోకి తరిమివేయాలంటే పంచాయతీ సిబ్బంది కొండముచ్చులను తీసుకొచ్చి వీటిని అటవీప్రాంతంలోకి తరిమేయాలని గ్రామస్తులు సూచిస్తున్నారు.

# గురుకులంలో విద్యార్థిని సూసైడ్..

### అసలు ఏం జరిగింది

**ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో చోటుచేసుకుంది. స్వాతి స్వస్థలం లింగంపల్లి. ఇవాళ ఉదయం గదిలో నుంచి స్వాతి ఎంతకు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి విద్యార్థులు గురుకుల సిబ్బందికి తెలియజేశారు.**



సంగారెడ్డి (మం) కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న స్వాతి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. గురుకులంలోని రెండవ ఫ్లోర్‌లో ఉదయం 6బీ30 నిమిషాలకు ఫ్యానుకి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.. ఉదయం రోజు మాదిరిగానే స్వాతి రోల్ కాల్‌కి కూడా హాజరై, పెండింగ్ వర్క్ ఉంది అని చెప్పి పైకి వెళ్లింది. తను ఎంతసేపటికి రాకపోవడంతో తోటి విద్యార్థినిలు రూమ్‌కి వెళ్లి చూడగా.. రూమ్ లాక్ చేసి ఉంది. ఎంత కొట్టినా తలుపు తీయలేదు. విండోలో నుంచి చూడగా స్వాతి ఉరి వేసుకోని కనిపించింది. ఆందోళనకు గురైన విద్యార్థినిలు.. విషయాన్ని టీచర్ల కు తెలియజేయడంతో వాళ్ళు రూమ్ డోర్ బద్దలుకొట్టి.. ఉరి వేసుకున్న స్వాతిని కిందికి దించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలిసులు విషయాన్ని లింగంపల్లిలోని స్వాతి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సంగరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్వాతి కుటుంబ సభ్యులు, బంధువులు గురుకుల పాఠశాల వద్దకు చేరుకోని స్వాతి మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, ఆత్మహత్య చేసుకునే అంత పిరికిదికాదు అని,ఇది ఆత్మహత్య కాదని ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పోలీసులు జోక్యం చేసుకుని స్వాతి కుటుంబ సభ్యులు, బంధువులకు సర్ది చెప్పి.. మృతిపై మీకు ఏమైనా అనుమానాలు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు.. ఇదే విషయంపై సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. స్వాతి మృతిపై కుటుంబసభ్యుల పై పిర్యాదు తీసుకున్నామని, పోస్ట్ మార్టం రిపోర్ట్ వస్తే పూర్తి వివరాలు తెలుస్తాయనన్నారు. చదువు ఒత్తిడి కూడా కొంత కారణం అని తెలుస్తుంది అని, పోస్ట్ మార్టం రిపోర్ట్ వచ్చాకే పూర్తి వివరాలు తెలుస్తాయి అని ఆయన చెప్పారు.

## ఎంత కాన్ఫిడెంట్‌గా ట్రీట్‌మెంట్ చేస్తున్నాడో ఈ వాచ్‌మెన్

పైన వీడియో చూస్తున్నారా ! ఎంత కాన్ఫిడెంట్‌గా ట్రీట్‌మెంట్ చేస్తున్నాడో ! కొంపదీసి డాక్టర్ అనుకునేరూ అస్సల్ కానేకాదు హాస్పిటల్ గేట్ దగ్గరుండే వాచ్‌మెన్ ఇతగాడు. మరి ఈ రేంజ్ ట్రీట్‌మెంట్ ఎలా నేర్చుకున్నాడు ? ఎందుకు నేర్చుకోవాల్సి వచ్చిందనంటే.. ! డాక్టర్ లేకపోవడంతో ఈ వాచ్‌మెనే ఇలా డాక్టర్ అయ్యాడన్నమాట. డాక్టర్ల నేర్పిన సబ్జెక్టో, చూసి నేర్చుకున్న ఎక్స్‌పీరియన్సో ఏమోగానీ చిన్నలు, పెద్దలు ఆఖరికి గర్భిణీలకూ కూడా ఈ వాచ్‌మెన్ సాబే వైద్యం చేస్తున్నాడు. అంతేకాదు రక్తపరీక్షల దగ్గర్నుంచి%ఔ% ఎక్స్‌రేల వరకూ దగ్గరుండి చూస్తాడట. నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తబురుజు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో బయటపడింది ఈ వాచ్‌మెన్ టాలెంట్. డాక్టర్లు, స్టాఫ్ నర్సులు విధులకు హాజరుకావకపోవడంతో వాచ్‌మెన్ డాక్టర్ అవతారమెత్తాడు. ఏమాత్రం టెన్షన్ లేకుండా వైద్యం చేస్తూ పేషెంట్లను టెన్షన్‌కు గురిచేస్తున్నాడు. ఇలా ఒకపూటో, ఒకరోజో కాదు చాలారోజులుగా ఇక్కడ ఇదే తంతు నడుస్తోందంటున్నారు గ్రామస్తులు. ఆస్పత్రికి వెళ్లాలంటేనే వణికిపోవాల్సి వస్తోందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో వేరే గత్యంతరం లేక వాచ్‌మెన్‌తోనే వైద్యం చేయించుకోవాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై టీవీ9 లో వార్తలు ప్రసారం కావడంతో ప్రభుత్వ స్పందించింది. విచారణకు ఆదేశించింది. నిజమని తేలితే స్టాఫ్ మొత్తాన్ని సస్పెండ్ చేయాలని ఆదేశించింది. దీంతో కలెక్టర్, ఆర్డీవో సంబంధిత ఆసుపత్రికి వెళ్లి విచారణ చేస్తున్నారు

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా
# జాతీయ పత్రికా దినోత్సవం

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 16 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



పత్రిక దినోత్సవం పురస్కరించు కొని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టె పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి ఎల్ ఎన్ ఆచార్యులు. నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు ముత్యాల సైదేశ్వర రావు ప్రెస్ క్లబ్ సభ్యులు కే. గురవయ్య. సందల. శ్రీనివాసరావు. అల్లి రవిచంద్. కాకనబోయిన శివ. కే. ఆనంద్. కటకం ప్రసాద్. పి. ఆశీర్వాదం. జె. వెంకట్రావు, అంబోజి. శివాజీ, బోళ్ళ రవికుమార్ అన్నె పాగ శ్రీనివాసరావు తదితర పాత్రికేయ మిత్రులు వైద్యశాల డాక్టర్ కే హరీష్ తదితర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనమైన గిరిజన సంస్కృతిని
# పరిరక్షిస్తాం

### అరకు కాఫీ పొడి పరిమణళం అద్భుతం
### ఐటిడి ఏ పి ఓ అభిషేక్ పై ప్రశంసలు జల్లు
### ఆదివాసీ గిరిజనులతో ముచ్చటించిన పి.ఎం
### భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**పాడేరు నవంబరు 16 సూర్య న్యూస్:** ఆదివాసీల ఘనమైన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తామని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.






బీహార్ రాష్ట్రం జమూయి జిల్లాలో జన జాతీయ గౌరవ దివస్ భాగంగా నిర్వహించిన గిరిజన యోధుడు, భగవాన్ బిర్సా ముండా 150 జయంతి వేడుకల లో శుక్రవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జన జాతీయ గౌరవ దివస్ వేడుకలలో మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్ర ప్రదేశ్ నుండి పాడేరు ఐటిడిఏ పరిధిలోని ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ నేతృత్వంలో అరకు వ్యాలీ మండలం కొత్తభల్లు గూడ ఆదివాసీ గిరిజనులు పాల్గొనే అవకాశం లభించింది. గత జనవరి నెలలో కొత్తభల్లు పంచాయతీలో పి. యం జన్ మన్ కార్యక్రమానికి ముందు, తరువాత ఆదివాసీ గిరిజన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, తాగునీటి పథకాలు, రహదారుల నిర్మాణాలు, విద్యుత్ సదుపాయాలు, గృహ నిర్మాణాలు, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీపై రూపొందించిన ఆల్బమ్ ను ఆదివాసీ గిరిజన బృందం నుండి స్వాభి గంగ చేతుల మీదగా ప్రధాన మంత్రికి బహూకరించారు. స్వాబి గంగ తో సుమారు అరగంట సేపు ప్రధాని ముచ్చటించారు. గిరిజన ప్రాంతంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రధాన మంత్రి అడిగి తెలుసుకున్నారు. గత జనవరి నెలలో నిర్వహించిన జన్ మన్ కార్యక్రమంలో స్వాబి గంగాతో ముచ్చటించానని ప్రధాని గుర్తు చేసారు. ఏడు లక్షల మంది గిరిజనుల తరుపున కృతజ్ఞతతో ఆల్బమ్ బహూకరిస్తున్నామని గంగ తెలిపారు. పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్దేన్ వికాస కేంద్రాల ఉత్పత్తులను పరిశీలించారు. అరకు కాఫీ పౌడర్ సీసా మూత తీసి వాసను చూసి అరకు కాఫీ పరిమళం ప్రపంచాన్ని ఆకర్షిస్తోందన్నారు. గిరిజన కాఫీకి అంతర్జాయ గుర్తింపు లభిస్తోందని పి. ఎం. అన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో ప్రధాన మంత్రి జన్మన పథకంను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు జల్లు కురిపించారు. ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ పియం జన్ మన్ పథకంలో 22831 మంది పివిటిలకు ఇళ్లు మంజారు చేసామని వివరించారు. 13973 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు, 10,200 మందికి కుల ధృవీకరణ పత్రాలు, 22,170 మందికి ఆధార్ కార్డులు, 1918 మందికి పి. యం. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించామని 33,387 మందికి బ్యాంకు ఖాతాలు తెరిచామన్నారు. విడివికెల అమలు తీరును, భారత సంకల్ప యాత్ర పరిశీలనకు వచ్చని ప్రధాన మంత్రి అదనపు కార్యదర్శి అతీష్చంద్ర ఐటిడిఏ పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అరకు మ్యూజియం క్యూరేటర్ మురళి ,మ్యూజియం సిబ్బంది గణపతి, విడివికె ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ ను నివారించవచ్చు

**: డాక్టర్ అరుణ్ కుమార్**

**పత్తికొండ అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పుచ్చకాయల మాడ పీహెచ్సీ వైద్యుడు అరుణ్



కుమార్ అన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేకార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దహుల్తి గ్రామంలో వైద్యాధికారి అరుణ్ కుమార్ వాణి ఎమ్మెల్ హెచ్ పి వాణి బాయ్ ఆరోగ్య కార్యకర్త రమేష్ మేల్ హెల్త్ అసిస్టెంట్ ఆశలు ధనలక్ష్మి సుశీల ఇంటింటికి వెళ్లి మూడు రకాల క్యాన్సర్ వ్యాధిపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్ మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం సాధించాలంటే స్క్రీనింగ్ తోనే సాధ్యం అవుతుందన్నారు. పల్లె, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని సర్వేలో భాగంగా తమ సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని కోరారు. భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణి ఎమ్మెల్ హెచ్ పి వాణి బాయ్ ఆరోగ్య కార్యకర్త రమేష్ మేల్ హెల్త్ అసిస్టెంట్ ఆశలు ధనలక్ష్మి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా, బాబు మా కడుపులు మాడుతున్నాయి కనికరించండి..!

**మహానంది నవంబర్ 16 సూర్య న్యూస్** అయ్యా ,బాబు,స్వామి మా కడుపులో మాడుతున్నాయి. మమ్ములను కనుకరించండి అంటూ మహానంది దేవస్థానంలో పనిచేసే ఏజెన్సీ ఉద్యోగులు అధికారులను వేడుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం. సెప్టెంబర్ మాసం నుంచి నేటి వరకు కూడా మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న దాదాపు 75 మంది ఏజెన్సీ సిబ్బంది జీతాలు చెల్లించలేదని తెలుస్తుంది. అదిగో చూద్దాం.. ఇదిగో చూద్దాం. అంటూ రెండున్నర నెలలు పూర్తి కావస్తున్న చుక్కలు చూపిస్తూ ఉన్నారే తప్ప కిందిస్థాయి సిబ్బందికి ఎలాగో అలాగా జీతాలు చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపి కడుపులు మాడకుండా ఏమి చేద్దాం, ఎలా చేద్దాం అనే ప్రస్తావనే లేకుండా కళ్ళు మూసుకొని ,గుడ్లు అప్పగించి చూస్తున్నారు. అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా సెప్టెంబర్ నుంచి నేటి వరకు సిబ్బందితో నిరంతరం విధులు నిర్వహించే విధంగా చర్యలుతీసుకుంటున్నారని కానీ జీతాలు చెల్లించే విషయంలో మాత్రం మీనమేసాలు లెక్కించడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తుంది. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఆది ,సోమ



వారాలతో పాటు పౌర్ణమి సందర్భంగా కూడా అనేకమంది భక్తులకు మహానంది దేవస్థానం ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిందని అందులో పలువు ఏజెన్సీ సిబ్బంది తమ విధులను నిర్వహించి భక్తుల కడుపు నింపారు. కానీ రెండున్నర నెలలు పూర్తి కావస్తున్నా తమ కుటుంబ సభ్యుల అన్నార్తి తీర్చలేక పోతున్నామని వాపోతున్నారు. దసరా పోయింది, దీపావళి పోయింది, కార్తీక మాసం కూడా పోతుంది అయినా మాకు జీతాలు అందించాల్సిన ఆలోచన ఆలయ అధికారులకు లేదా అని ప్రశ్నిస్తున్నారు. వారు మాత్రం దసరా ,దీపావళి , కార్తీక మాసం అన్ని పండగలు,పర్వదినాలు సంపూర్ణంగా జరుపుకోవచ్చు, కానీ మేము మాత్రం అన్ని పండగలు వారి దయా దక్షిణాలతో మాడే కడుపులతో అసంపూర్ణంగా జరుపుకోవాల ఇది ఎక్కడి న్యాయం. గతంలో పర్మినెంట్ ఉద్యోగుల కంటే ముందే ఏజెన్సీ ఉద్యోగులకు జీతాలు చెల్లించే వారిని ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు తారు మారు అయిందో ఎవరి నిర్లక్ష్య కారణంగానో ఏజెన్సీ సిబ్బందికి జీతాలు అందడం లేదో ఆలయ అధికారులు బహిర్గతపరిచి న్యాయం చేయాలని వెంటనే జీతాలు చెల్లించి ఏజెన్సీ సిబ్బందిలో వెలుగులు నింపాలని కోరుతున్నారు. మరి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది ప్రశ్నార్ధకంగా మారినట్లు తెలుస్తుంది.

## ఏఐఎస్ఎఫ్ 49వరాష్ట్ర మహాసభలను
# జయప్రదం చేయండి

**దేవనకొండ నవంబర్ 16 సూర్య న్యూస్:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న



మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నందు మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలనే లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రంగన్న,మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్, రవితేజ , విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సెక్యూరిటీ గార్డ్ పై దాడి చేసిన
# సూపర్వైజర్ పై ఫిర్యాదు

**గోరంట్ల నవంబర్ 16 సూర్య న్యూస్** మండల పరిధి లోని బూదిలి గ్రామంలోని శ్యాడిల్స్ పరిశ్రమలో విధుల నిర్వహణలో ఉన్న మహిళా సెక్యూరిటీ గార్డు రాజేశ్వరి పై అదే



పరిశ్రమల సూపర్వైజర్ గా పని చేస్తున్న త్రివేదిలాల్ శనివారం ఉదయం దాడికి పాల్పడి చేతులు,మెడ, భుజాలపై రక్త గాయాలు చేసిన సంఘటన చోటుచేసుకుంది ,విషయం తెలుసుకునీ బాధితురాలిని పరామర్శించారు, అలాగే బాధితురాలు జరిగిన సంఘటన వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిఐటియు నాయకుల స్వర్ణలత , కొండా వెంకటేశులు దృష్టికి తెలపడంతో బాధితురాలితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వారికి ఫిర్యాదు చేసి జరిగిన సంఘటన మీద సిఐ కి ఫోన్ లో జరిగిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు, సీఐ బోయ శేఖర్ స్పందిస్తూ ఖచ్చితంగా విచారించి మహిళా బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ,అనంతరం బాధితురాలితో కలిసి పరిశ్రమ వద్దకు చేరుకొని త్రివేదిలాల్ మహిళల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఈరోజు మహిళా కార్మికులపై జరిపిన దాడి పూర్తి విషయాలు హెచ్ ఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేశారు, వారు కూడా మాట్లాడుతూ పరిశ్రమ క్రమశిక్షణ నిబంధనలు ప్రకారం తప్పు చేసిన వారి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అదేవిధంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజేశ్వరి మీద జరిగిన దాడికి పాల్పడిన త్రివేదిలాల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగించి మహిళలకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో జరిగిన సంఘటన వివరాలను కార్మికుల అందరికీ వివరించి ఇలాంటి సంఘటనలో మరల పరిశ్రమలో ఇలాంటి సంఘటనలు జరగకుండా కార్మికులను సంఘటితం చేసి నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# మెరకచింత డిప్యూటీ వార్డెన్ సస్పెన్స్

### ప్రదానోపాధ్యునికి షోకాజ్ నోటీస్.. ఇంచార్జ్ ఉప సంచాలకులు రజని

**పాడేరు నవంబర్ 16సూర్య న్యూస్:** హుకుం మండలం మెరకచింత ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాటశాల డిప్యూటీ వార్డెన్ ఎం.పి కోటేశ్వర రావును సస్పెండ్ చేస్తూ





గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు ఎల్. రజని ఉత్తర్వులు జారీ చేసారు. అదేవిధంగా అదే పాటశాలలో ప్రదానోపాధ్యయురాలుగా పని చేస్తున్న ఎస్. శాంత కుమారికి షోకాజ్ నోటీస్ జారీ చేసారు. వివరాలలోకి వెళ్తే... 15వ తేదీ అర్ధ రాత్రి పాతశాలకు చెందిన 20 బస్తాల బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా బాకూరు గ్రామస్తులు పట్టుకుని సీజ్ చేయడం జరిగింది. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న ఇంచార్జ్ ఉప సంచాలకులు నేరుగా వెళ్లి విచారణ జరపగా ఆ బియ్యం మెరకచింత పాతశాలకు చెందినవిగా గుర్తించి ప్రాథమిక విచారాణ ప్రకారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ సూచనల మేరకు డిప్యూటీ వార్డెన్ ను సస్పెండ్ చేయడంతో పాటు హెచ్ఎం ను సంజాయషీ కోరినట్లు ఎల్, రజని తెలిపారు. పూర్తి విచారణ అన0తరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఆమె వివరించారు.

## గ్రామలలో పెరిగిపోతున్న...
# కోతుల కుక్కల స్వైర విహారం

### కుక్కలు కోతుల బెడద
### భయాందోళన చెందుతున్నా మహిళలు విద్యార్థులు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 16 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి. చిల్లకల్లు పెనుగంచిప్రోలు నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలలోగ్రామంలో కోతులు పంటలు నాశనం చేయటం రైతులకు పెద్ద సవాలుగా మారాయి అదికాక ప్రజల పై కుక్కలుదాడిచేసిన దాకలు కోకొల్లలు ఇటీవల కాల%శీ%లో పెనుగంచిప్రోలు లో బాబుపై దాడి చేసి చంపడం చూసాము. ఆదికాక కోతుల బెడద రోజు రోజుకు పెరిగి పోతుంది. ఈ క్రమంలో హై స్కూళ్ళ లో మాస్టర్ స్కూల్ ఎలిమెంటరీ స్కూల్ ల లో తమ పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు వెంట ఉండాల్సిందే. మహిళలు ఇళ్లల్లో పని చేసుకునే క్రమంలో కోతులు ఇళ్లల్లోకి చొరబడి మహిళలను వృద్ధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మరి ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రతి వీధిలోను 10 నుంచి 20 కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి సమయంలో వివిధ ప్రాంతాల నుంచి విధులు ముగించుకొని లేక ప్రయాణం చేసి తమ స్వగృహాలకు వెళ్లే క్రమంలో మందలు మందలుగా ఉన్న కోతులు కుక్కలను చూసి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు గాంధీ సెంటర్ నుంచి బీసీ కాలనీ ప్రాంతంలో మరీ ముఖ్యంగా రోడ్లపైనే కుక్కల ఆవాసాలుగా మారాయి. సంబంధిత ఉన్నతాధికారికి ఎన్ని సార్లు మొరాయించుకున్న తమ గోడు పట్టించుకునే నాధుడే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న రెండేళ్ల చిన్నారిపై పెనుగంచిప్రోలు గ్రామంలో కుక్కలు దాడి చేయడంతో మృతి చెందిన విషయం విధితమే కాబట్టి సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు

# రహదారి మార్జిన్లలో ఆక్రమణలు తొలగించాలి

### సీజనల్ వ్యాపారులకు ప్రత్యేక స్థలం...రైతు బజార్ ను సద్వినియోగం చేసుకోండి..జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు నవంబర్ 16సూర్య న్యూస్:**

పాడేరు జిల్లా ప్రధాన కేంద్రంగా మారినప్పటి నుంచి రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రహదారి మార్జిన్లలో వ్యాపారులు ఆక్రమణలను స్వచ్ఛందంగాతొలగించికోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఉదయం ఎస్పి అమిత్ బర్ధర్ తో కలసి పాత బస్ స్టాండ్ నుండి ఆర్టిసి బస్ స్టాండ్ వరకు గల రహదారిని పరిశీలించిన కలెక్టర్ ఆర్ అండ్ బి రహదారి నుండి జాతీయ రహదారిగా మార్పు చెందిన నేపధ్యంలో రంపచోడవరం నుంచి బొడ్డవర కూడలి వరకు వంద మీటర్ల విస్తీర్ణం జరుగుతుందని, ప్రస్తుతం ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్నందున తొలగించాలని ఆదేశించారు. ఐతే వ్యాపారులందరికి ముందుగా అవగాహన కల్పించాలని, నోటీసులు జారీ చేయాలని సూచించారు. పలు షాపులు పరిశీలించిన కలెక్టర్ ఆయా ప్రాంతాలలో స్థలం ఆక్రమించి కట్టుకున్నవారిపై ఆగ్రహం వ్యక్త పరిచారు. అదేవిధంగా కొంతమంది కట్టుకోవడమే కాకుండా ముందుకు ఉన్న స్థలాలను ఇతరులకు అద్దెకు ఇవ్వడం పట్ల మరింత ఆగ్రహం వ్యక్త పరిచారు. అదే రహదారిలో ఒక కూర గాయాల షాపు కొత్తగా పెట్టడం పట్ల ఇఓఆర్డి రమేష్ పై ఆగ్రహం వ్యక్త పరుస్తూ, మూడు రోజులలో ఖాళీ చేయాలని ఆదేశించారు. సీజనల్ గా దుప్పట్లు అమ్ముతున్న వ్యాపారులు రహదారి మార్జిన్లలో అమ్మడాన్ని గమనించిన కలెక్టర్ వారికి వేరే ప్రదేశం గుర్తించి అక్కడికి తరలించాలని సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ను ఆదేశించారు. ఆయా వ్యాపారులతో





కలెక్టర్ మాట్లాడి వారిని ఒప్పించారు. ముందుగా రైతు బజార్ ను పరిశీలించిన కలెక్టర్ దానిని వెంటనే శుభ్రపరచాలని ఆదేశించారు. రహదారి మార్జిన్లలో వ్యాపారాలు చేస్తున్న కూరగాయల వ్యాపారులకు వాటిని కేటాయించాలని, వారు అక్కడే వ్యాపారాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనతరం తనను కలసిన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పి కార్యాలయాలతో పాటు పలు కార్యాలయాలు, కళాశాలలు ఉన్నాయని, మెడికల్ కళాశాల కూడా పని చేస్తుందని, ఈ నేపధ్యంలో జాతీయ రహదారి 516–ఇ గా మారిన ఆర్ అండ్ బి రహదారి విస్తరణ ఉన్నందున రహదారి నిర్మాణానికి స్థలాలు ఇవ్వాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేసారు స్వంత స్థలంలో వ్యాపారాలు ఉన్నవారికి రహదారిపైకి రాకుండా మరో అంతస్తు నిర్మాణానికి అనుమతి ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జింవన్ నిర్మాణానికి నిభందనలు ప్రకారం రుసుము చెల్లిస్తే అనుమతులు ఇచ్చి క్రమబద్ధీకరించాలని పంచాయతి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాదేరుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ముందుగా అవగాహన కల్పించడమ జరుగుతుందని, తరువాత నోటీసులు జారీ చేస్తామని, స్పందించకపోతే నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఈ పరిశీలనలో ఎస్పే అమిత్ బర్ధర్, పోలిస్ ఇన్స్పెక్టర్ ఆర్ అండ్ బి ఇఇ బాల సుందర బాబు, డిపిఓ లవ రాజు, తహసిల్దార్ వి. త్రినధారావు నాయుడు, సర్పచ్ కే. ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## విస్తృతంగా సాగుతున్న తెలుగుదేశం పార్టీ

# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిలకలూరిపేట నవంబర్ 16సూర్య న్యూస్** మండలం లోని పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అయింది.పసుమర్రు




గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది.ప్రతీ ఒక్క ఇంటికీ పార్టీ నేతలు వెళ్లి, సభ్యత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు.రెండు సంవత్సరాల కాల పరిమితితో కూడిన సదరు సభ్యత్వం పొందిన వారికి ప్రమాద బీమా 5 లక్షల వరకూ ఉంటుంది. ఇటీవల సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మాజీ మంత్రి వర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష నిర్వహించి, సభుత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం అయింది.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , కౌన్సిలర్ ,జాలాది.సుబ్బారావు , షేక్ కరిముల్లా , %ం.ం%.సుభాని,ముల్లా.కరిముల్లా మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బూతు కన్వీనర్లు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 విజేత మహేష్‌కు సన్మానం

**బేడ బుడగ జంగాల రిజర్వేషన్ సమితి ఉపాధ్యక్షుడు కడమంచి నరసింహా**

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 16 సూర్య న్యూస్** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంకు చెందిన కొండపల్లి మహేష్ తండ్రి రాములు గ్రూపు4లో



గవర్నమెంట్ ఉద్యోగం పొం దడం జరిగింది. మహేష్ ను అభినందిస్తూ బేడ బుడగ జంగాల హక్కుల రిజర్వేషన్ సమితి నుండి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడమంచి నరసిం హ అభినందిస్తూ సన్మానం చేయడం జరిగింది.వారు మాట్లా డుతూ నిరుపేద విద్యార్థి కష్టపడి చదివి గ్రూప్ 4 ఉద్యోగం సంపాదించడం పట్ల ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశాము అన్నారు.ఈకార్యక్రమంలో వెంకటాద్రిపాలెం అధ్యక్షుడు కొండపల్లి ఏసు,మోట%శీ% నాగేష్,మోతే బంగారి, తాటికొండ సంజీవులు,కళ్లెం నరేష్,కొండపల్లి యాదగిరి, దుదురుకు శివ,కొండపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ అంతరాయం

**ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు**



**పామిడి నవంబర్ 16 సూర్య న్యూస్ :** పామిడి సబ్ స్టేషన్ ఫీడర్ మరియు ఎద్దులపల్లి బాల్యం సబ్ స్టేషన్ లో 33/11 కె.వి మైండ్ లైన్ వర్క్ జరుగుతున్నందున మండల ప్రజలు రైతులు సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు కరెంటు అంతరాయం ఉన్నందున ప్రతి ఒక్కరూ దీన్ని గమనించాలని విద్యుత్ అధికారి మధు మరియు కరెంటు అధికారులు తెలియజేశారు.

## మున్సిపాలిటీలో నిలిచిపోయిన

# పనులన్నీ పూర్తి చేయాలి

**: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 16 సూర్య న్యూస్** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మున్సిపాలిటీ,పబ్లిక్ హెల్త్, నేషనల్ హైవే అధికారులతో





శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్ట ణంలో గత పాల కుల నిర్లక్ష్యం వలన విఫలమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు అలా గే రోడ్స్ విస్తరణ, ప్రధాన రహదా రుల మరమ్మత్తు పనులు,లైటింగ్ ఏర్పాట్లపై అధికా రులతో చర్చించి వెంటనే పనులు ప్రారంభించాలని సూచిం చారు. అనంతరం అధికారు లతో కలిసి పట్టణంలోని పలు చోట్ల సందర్శించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.



## ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

# దొరికినచో అంద చేయగలరు

హిందూపురం నియోజకవర్గం పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి చెందిన కె శశికళ సంబదించిన ఇంటిని **2017**లో హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ **4628/2017**కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు నెంబర్ **1382 / 2004** ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినది.సంబధిత డాక్యుమెంటు ఎవరికైనా దొరికినచో కే శశికళ సెల్ నంబర్ **9573497244** కి ఫోన్ చేసి అందజేయగలరు.



# కె.ఎస్. కె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం







**చిలమత్తూరు (రూరల్)**
**నవంబర్ 16 సూర్య న్యూస్**
హిందూపురం నుంచి తిరుమలకు పాదయాత్ర గా వెళుతున్న బృందానికి వరుసగా గత 6 వ సంవత్సరల నుండి చిలమత్తూరు హైస్కూల్ నందు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగింది, పాదయాత్ర భక్తులకు సేవచేసుకోనే భాగ్యం కలిగించిన ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, ఇలాగే కె ఎస్ కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తి ఆ భగవంతుడు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ, సహారించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోట మీద సురేష్ కుమార్ రెడ్డి మరియు కోట మీద సుధీర్ కుమార్ రెడ్డి ,నాగార్జున రెడ్డి, గజేంద్ర రెడ్డి, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అహుడా చైర్మన్ టీసి వరుణ్,కార్పొరేషన్ డైరెక్ట్ ఈశ్వర్ ని కలిసిన

# పామిడి జన సైనికులు

**పామిడి నవంబర్ 16 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన జనసైనికులు శనివారం అహుడా చైర్మన్ టి సి వరుణ్ మరియు బోయ కార్పొరేషన్ డైరెక్టర్ బోయ ఈశ్వర్ ని





మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం అహుడా చైర్మన్ టీ సి వరుణ్ బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తానని ఎన్నికల సమయంలో మాట ఇచ్చారు అందులో భాగంగానే అనంత పురం జిల్లా కి పదవులు రావడం చాలా అదృష్టం ఎం దు కంటే రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మీరెవరు ఎక్కడ అల్లర్లు చేయకుండా తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీతో కలిసి మెలిసి పనిచేస్తే కచ్చితంగా మనకి న్యాయం జరుగుతుందని చాలా సందర్భాల్లో తెలియజేశారు మేము కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలు తూచా తప్పకుండా పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణతో నడుచుకున్నాము కనుక మేము ఈరోజు ఈ స్థాయికి వచ్చే మీరు కూడా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేస్తే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము ,సూరి ,రామాంజనేయులు ,వీర ప్రతాప్, నవీన్ ,నాగరాజు, సురేష్ ,రవితేజ ,రమేష్, సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్...

# క్రీడాకారుడికి అభినందన

**కర్నూలు నవంబర్ 16సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఆర్.కొంతలపాడు) లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంగా సావిత్రి పాల్గొని 68 వ ఎస్ ఎల్.జి.ఎఫ్. నెట్ బాల్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న టి.నవీన్ కుమార్



ని అభినందించారు. క్రీడాకారునికి ట్రావెలింగ్ బ్యాగ్ స్పోర్ట్స్ కిట్టును బహుకరించారు క్రీడలలో ప్రోత్సహిస్తున్నటు వంటి క్రీడాకారుడి తల్లిదండ్రులు సుజాత, రమేష్ లను అభినందించారు. నవీన్ ఉత్తమ క్రీడాకారునిగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్ ని అభినందించారు హెచ్.ఎం. ఆర్.సావిత్రి మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 11 వ తేదీ వరకు విశాఖపట్నంలోని గాజువాకలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో కర్నూలు జిల్లా జట్టును క్వాటర్ ఫైనల్స్ గెలిపించుటలో ముఖ్యపాత్ర పోషించిన నవీన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన రాష్ట్ర జట్టు డిసెంబర్ 2 నుంచి 6 వరకు చత్తీస్గడ్ లోని కోట లో 68వ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలు జరుగు తా యని తెలిపారు అందులో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున టి.నవీన్ పాల్గొంటారని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగా సావిత్రి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్, నవీన్ తల్లిదండ్రులు రమేష్ సుజాత లు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న తితిదే ఆధ్వర్యంలో

# భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

**నంద్యాల నవంబర్ 16సూర్య న్యూస్** గీత జయంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఉదయం 9-00 గంటల నుండి




భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహి స్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థాన ములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహ కులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, శ్రీకృష్ణ మందిరం అధ్యక్షులు పార్ధసారధికృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రస్వామి, తెలిపారు. 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై, ( ధ్యాన యోగం) 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక విభాగంగా, అదేవిధంగా భగవద్గీత18 అధ్యాయాలలోని 701 శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాల వయసు పైబడిన వారికి వేరు వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు, నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను శ్రీకృష్ణ మందిరం నందు ఆవిష్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ మందిరం కమిటీ కోశాధికారి జీనేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శివశంకర్ యాదవ్, పృథ్విరాజ్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్, రామ్మోహన్ యాదవ్, కేశాపురం సుహాసిని, రాధాలక్ష్మీ, సూర్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరని తెలిపారు.

# ద్వారకా తిరుమల కిటకిట..

**చిన్న వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**ద్వారకా తిరుమల నవంబర్ 16సూర్య న్యూస్** చిన్న వెంకన్న క్షేత్రం ద్వారకా తిరుమల శనివారం ఉదయం గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం అదేవిధంగా కార్తీక మాసం మూడో శనివారం కావడంతో రద్దీ ఏర్పడింది. ఆలయ విభాగాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. కేశఖండనశాల క్యూ లైన్లు. అనివేటి మండపం,తూర్పు రాజగోపుర ప్రాంతం,



జంట గోపురాలు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, భక్తులతో నిండాయి. సాయంత్రం ఏడు గంటలకు సహస్ర దీపారాలంకరణ దేదీప్యమానముగా జరుగనున్నట్లు దేవాలయ అధికారులు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు పర్యవేక్షణ చేశారు.

## నూజివీడు సీడ్స్ వారి పుష్కల్ NP-9153 తో అధిక దిగుబడి

**: సేల్స్ మేనేజర్ నాగయ్య**

**సూర్యాపేట నవంబర్16 సూర్య న్యూస్** పెనుపాడు మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన లక్కపాక దేవయ్య అనే రైతు సాగు చేసిన నూజివీడు సీడ్స్ వారి పుష్కల్ %చీూ%-9153వరి పై




శనివారం క్షేత్ర ప్రదర్శన నిర్మించడం జరిగింది.సేల్స్ మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ గత 50 సంవత్సరాల పైగా రైతులకు నాణ్యమైన,ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందించడం ద్వారా ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి.అందులో భాగంగా వచ్చిన పుష్కల్ నాప్ -9153సీడ్స్ మంచి ఫలితాలు ఇస్తూ అగ్గి తెగులు,దోమపోటు తట్టుకుంటుంది.వర్షానికి గాలికి కిందపడదు సమర్థవంతంగా తట్టుకుంటది అన్నారు.ప్రతి కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి అధికంగా వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. డిస్టిబూటర్స్ మాట్లాడుతూ ఖర్చు తక్కువ దిగుబడి అధికం అని అన్నారు. కార్యక్రమంలో డిస్టిబూటర్ మిరియాల నాగరాజు కృష్ణమూర్తి, రైతులు రామకృష్ణారెడ్డి, వినోద్, సైదా, కంపెనీ ప్రతినిధులు బి.వీరబాబు, సిహెచ్.నాగరాజు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్య న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు







ర్యాలీ రోడ్డు మార్గంలో పొంచి ఉన్న ప్రమాదం.!

ప్రమాదం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

**ఆత్రేయపురం నవంబర్ 16 సూర్య న్యూస్:**

సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక కథనానికి అధికారులు స్పందించారు.ఊబలంక నుండి ర్యాలీ వైపు వెళ్లే తనీలు దుర్గమ్మ గుడి వద్ద పెద్ద కాలువ నుండి పంటచేలకు వెళ్లే కల్వర్టు రోడ్డు పక్కన సుమారు 30 అడుగులు మేర కృంగిపోవడంతో ప్రజలకు ప్రమాదకరంగా మారింది అంటూ సూర్యా వెలుగు దినపత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. ఈ వార్త చదివిన అధికారులు ఆర్ ఎం బి జె ఈ కుమార్ స్పందించి వెంటనే రక్షణగా కర్రలను కట్టి భద్రత కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త కల్వర్టు నిర్మించడానికి సంబంధిత అధికారులకు నివేదిక పంపామని నిధులు రాగానే పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే సూర్య వెలుగు దినపత్రికకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## నారా రామ్మూర్తినాయుడు మరణం
# టీడీపీ పార్టీకి తీరని లోటు

**నారా రామ్మూర్తి నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి**

**రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**పాడేరు నవంబర్ 16 సూర్య న్యూస్:** కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా. రామ్మూర్తినాయుడు గుండె పోటుతో మరణించడం తెలుగుదేశం పార్టీకి నారా కుటుంబానికి తీరని లోటని రామ్మూర్తినాయుడు మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని, నారా వారి కుటుంబానికి మనో ధైర్యం ఇవ్వాలని భగవంతునికి ప్రార్థిస్తున్నానని జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.


## తాప్సి కి ఆర్థిక సహాయం అందించిన
# జోడాల మిత్రబృందం

**తాళ్ళపూడి నవంబర్ 16 సూర్య న్యూస్ :** తాళ్లపూడి గ్రామంలో 8వ తరగతి చదువుతున్న కాటూరి తాప్సి ఇంటిపై ఆడుతూ కాల్ జారీ కింద పడిపోవడం వలన తలకి పెద్ద గాయం అయ్యి ఐసీలో చికిత్స పొందుతూ ఉంది. పేద కుటుంబానికి ఆసరాగా అందరం ఉండాలని ఉద్దేశంతో నా స్టేటస్ ద్వారా అనేక మందికి తెలియజేయడం ద్వారా నా స్నేహితులు చిక్కాల నాగరాజు, విజయవాడ సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్ విల్సన్ రాజు మాస్టర్ మైగాపుల ఆదిలక్ష్మి మల్లవరపు తేజ దుర్గాసి వనిత, ఇల పండు సత్యనారాయణ నేను అందరం కలిసి 13350 రూపాయలు తాప్సి యొక్క వైద్య సహాయం కొరకు ఈరోజు వారి తండ్రికి అందించడం జరిగింది.మనసున్న ప్రతి ఒక్కరూ స్పందించి తాప్సి ఆరోగ్య పరిస్థితి కొరకై ప్రతి ఒక్కరు తమ ఆర్థిక సాయం అందించాలని కోరుకుంటూ ఉన్నాను. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నా స్నేహితులు బంధువులు ద్వారా మరి ఆదేశానందిస్తున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక నమస్సుమాంజలు తెలియజేస్తున్నాను అని జోడాల వేంకటేశ్వర రావు అన్నారు.ఈ కార్యక్రమం లో సువర్ణరాజు , తాప్సి తండ్రి నాగార్జున, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో
# కమిటీ ఎన్నిక

**గుంతకల్లు నవంబర్16 సూర్య న్యూస్ :** మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి హాఫీజ్ అబ్దుల్ మాలిక్ సాబ్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు షేక్ షర్ఫుద్దీన్ సాబ్ మరియు కమిటీ సభ్యులు కలిసి కమిటీ కోశాధికారిగా కే ఫయాజ్ సోజీష్ మరియు నూతన జాయింట్ సెక్రెటరీగా అక్తర్ భాషా ని ఎన్నుకోవడం జరిగినది. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గుంతకల్లు మండలంలోని ఏ సమస్య అయినా అన్ని వర్గాల వారు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ద్వారా సమస్యలను పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి హాఫిజ్, అబ్దుల్ మాలిక్ సాబ్, గుంతకల్లు టౌన్ ప్రెసిడెంట్ షేక్ షర్ఫుద్దీన్, సెక్రటరీ పి. నౌషద్, కోశాధికారి కే ఫయాజ్ సోజిష్, అక్తర్ భాష, అబ్దుల్ రెహమాన్, డెకరేషన్ రఫిక్ సబ్ ,మునీర్ సాబ్, హాఫిజ్, గౌస్ సాబ్, అల్లిపిరా సాబ్,అహ్మద్ సాబ్ , మునీర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇళ్ల స్థలాల కోసం వ్యక్తిగత అర్జీల సమర్పణ

**సిపిఐ ఆధ్వర్యంలో 18న సచివాలయాల వద్ద ఆందోళన**

**రుద్రవరం నవంబర్ 16 సూర్య న్యూస్** ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వ్యక్తిగత అర్జీల సమర్పణకై ఈనెల 18న సిపిఐ పార్టీ, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ తెలిపారు.శనివారం మండలం లోని పలు గ్రామాలలో ఆయన ఇల్లు లేని పేదలను గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి ఇంటి స్థలాన్ని మంజూరు చేసేలాగా వ్యక్తిగత దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించి వాటికి పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు పట్టణాలకు దూరంగా నివాసానికి యోగ్యం కానీ ప్రాంతాలలో స్థలాలు కేటాయించడంతో ఇంతవరకు చాలామంది పేదలు ఇంటి నిర్మాణాలను చేపట్టలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇల్లు లేని పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్ల చొప్పున స్థలాలను ఇస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు . అంతేకాకుండా ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు.ఇంటి నిర్మాణానికి సిమెంటు ,ఇసుక ,ఇటుక ,ఇనుము, కంకర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు. వ్యక్తిగత అర్జీల సమర్పణకై ప్రజలు ఈనెల 18న గ్రామ సచివాలయాల వద్దకు రావాలని ఆయన తెలిపారు.



# ఎరువుల దుకాణాల తనిఖీ

**యాడికి నవంబర్ 16 సూర్య న్యూస్** మండలంలోని ఎరువుల దుకాణాలను తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకులు చంగల్ రాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాలలో లైసెన్సులు, స్టాకు వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల ద్వారా ఎరువుల కొనుగోలు జరుగుతున్నాయా ? లేదా? అన్నకోణంలో విచారణ చేశారు. కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు. డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు రైతులకు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, విరుద్ధంగా ఎవరైనా డీలర్లు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాష పాల్గొన్నారు.



# దాతలు అంటే అధికారులకు చిన్న చూపా..!

**నంద్యాల నవంబర్ 16సూర్య న్యూస్:** దాతలు లేనిదే ఏ క్షేత్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగవని మహానంది దేవస్థానం అధికారులకు తెలియదా.ఈ కాలంలో మహానంది క్షేత్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అంటే దానిలో దాతల సహకారం ఎంతో ఉంది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు దాతల సహకారంతో జరిగాయా లేక దేవస్థానం తన సొంత నిధులతో ఖర్చు చేసి ఉత్సవాలు నిర్వహించారా. నంద్యాల మార్కెట్ ప్రసాద్ గత 24 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా శివయ్య మీద భక్తితో ప్రతి రోజూ క్షేత్రంలో అన్నదాన కార్యక్రమానికి సరిపడు కూరగాయలు వితరణ చేస్తున్నారు. అలాంటి దాతను పిలిచి అవమానించారా అనే అంశంపై మహానంది క్షేత్రంలో చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం జరిగిన కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది క్షేత్రంలో జరిగే జ్వాలాతోరణం మరియు కోటి దీపోత్సవ కార్యక్రమానికి నంద్యాల కు చెందిన మార్కెట్ ప్రసాద్ దంపతులను దేవస్థానం అధికారులు ఆహ్వానించారని సమాచారం. ఆహ్వానించడానికి కారణం కూడా కొన్ని సంవత్సరాల నుంచి నిరంతరం అమలవుతున్న నిత్య



అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉచితంగానే కూరగాయలతో పాటు, దసరా, కార్తీక మాసం, మహాశివరాత్రి, ఉగాది మరియు ఇతర పర్వదినాలు కార్యక్రమాలకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అందులో భాగంగానే గుర్తించి ఆహ్వానం పంపినట్టు తెలుస్తుంది. క్షేత్రానికి వచ్చిన తర్వాత ఆలయ అధికారులు స్పందించక పోవడంతో మార్కెట్ ప్రసాద్ దంపతులు నిరాశతో బయటకు వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. దాతలు విషయంలో మహానంది క్షేత్రం అధికారులు ఈ మధ్య కాలంలో వింత ధోరణి అవలంబిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఎలాంటి దాతను అయినా నిర్లక్ష్యం చేస్తే ఆలయ అభివృద్ధికి ఆటంకం కలిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ నాయకులకు ఇచ్చే ప్రాధాన్యత దాతలకు ఇవ్వడం లేదు. మార్కెట్ ప్రసాద్ తనకు జరిగిన ఇబ్బంది కర పరిస్థితి ని ఫోన్ లో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారని తెలుస్తోంది.

## వానవోలు లో జోరుగా టీడీపీ సభ్యత్వ
# నమోదు కార్యక్రమం

**గోరంట్ల నవంబర్ 16 సూర్య న్యూస్** మండలం లోని వానవోలు పంచాయతీ లో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.శనివారం వానవోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి,ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకులకు , కార్యకర్తలకు సభ్యత్వం వల్ల 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకుని లబ్ధి పొందాలని తెలిపారు, ఈ కార్య క్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు బాలకృష్ణ చౌదరి, హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ జిలాన్, స్టోర్ డీలర్ రాఘవ నాయుడు, సీనియర్ నాయకులు రఫీ, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ మరియు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.



## శ్రీ భక్త కనకదాసు జయంతిని
# ఘనంగా జరుపుకుందాం

**- ఎండి హాళ్ళి గ్రామ సర్పంచ్ సుధాకర్**

**హొళగుంద నవంబర్ 16 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఈనెల18వతేదీన సోమవారం జరగబోయే శ్రీ భక్త కనకదాసుని 537 వ జయంతి ఉత్సవాలను కురువ సోదరులు ఘనంగా జరుపుకోవాలని ఎండి హాళ్ళి గ్రామ సర్పంచ్ సుధాకర్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కురువ కులస్తులు అందరూ ఐక్యంగా ఉండి భక్త కనకదాసుని 537 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కనకదాసు కురువ కులస్తులకు ఆరాధ్య దైవంగా ఉండి కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి భక్తుడు ఉడిపి శ్రీ కృష్ణ దేవాలయంలో బ్రాహ్మణ పూజారులు కురువ భక్తుడిని గుడి లోపలకి పోకుండా చేస్తే వారిని ఆపి గుడి వెనుక భాగంలో ఉండి కనకదాసుని ఆశీస్సులు పొందిన మహా పరమ భక్తుడు శ్రీ భక్త కనకదాసు అనే అలాంటి శ్రీ కనకదాసు జయంతిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అంతేకాకుండా భక్త కనకదాసుని జయంతిని ప్రభుత్వమే చేపట్టి కురువలకు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.



## దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో
# పుట్టినరోజు వేడుకలు




**తాళ్ళపూడి నవంబర్ 16 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రాజమండ్రి పట్టణం లోని జియోన్ అంధుల వికలాంగుల అనాధాశ్రమం లో నేహా సిస్టర్ పుట్టినరోజు వేడుకలు తాళ్లపూడి మండలం లోని బాలాజీ ఎలక్ట్రికల్స్ యజమానులైన రావులపాటి అనిత శ్రీనివాసరావు కుమార్తె నేహా పుట్టినరోజు సందర్భముగ వారి కుటుంబ సభ్యులు జియోన్ అందుల వికలాంగుల అనాథ ఆశ్రమంలో ఉన్న 70 మంది అనాథ పిల్లలకు యాపిల్స్, బిస్కేట్స్, పెన్స్, పెన్సిల్స్,హెరెజర్స్, చాక్ మర్స్, కేక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెడ్నెగో,గౌతమ్ ,బాలాజీ ఎలక్ట్రికల్స్ శ్రీనివాస్ రావు నేహా సిస్టర్, పాల్గొన్నారు .

# ప్రజలు సమాచార హక్కు చట్టంగురించి తెలుసుకోవాలి

**:జిల్లా అధ్యక్షులు పెద్దఎల్లప్ప**

**పత్తికొండ నవంబర్ 16సూర్య న్యూస్** ప్రజలు సమాచార హక్కు చట్టం –2005 గురించి తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు పెద్ద ఎల్లప్ప తెలిపారు. శనివారం పత్తికొండ పట్టణంలో ఫోరమ్ ఫర్ ఆర్టిఐ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఫోరమ్ ఫర్ జిల్లా అధ్యక్షులు పెద్ద ఎల్లప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బొగ్గుల తిక్కన్న ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన సమాచార హక్కు చట్టం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. ప్రతి పౌరుడు కూడా సమాచార హక్కు చట్టం ను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. అనంతరం ఫోరం ఫర్ ఆర్టిఐ పత్తికొండ డివిజన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా నాయకులు ఎన్నుకున్నారు. పత్తికొండ డివిజన్ అధ్యక్షులుగా పగిడిరాయి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా ఆదోని రవికుమార్, సెక్రటరీగా జగ్గిలి రాజేష్ తో పాటు సభ్యులను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సమావేశంలో ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు డివిజన్ల అధ్యక్షులు ఆనంద రాజు, ఆవుల తిప్పన్న, జోజి, గోనెగండ్ల ఇజ్రాయిల్, సి.బెళగల్ బుడ్డన్న, సభ్యులు నరసన్న, రామాంజనేయులు, శివరాముడు, డాక్టర్ రంగయ్య, లక్ష్మన్న, వెంకటరాముడు, అరవింద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.




## సాగిపాడు దొంగతనం,
# ఇద్దరు దొంగలు అరెస్ట్

**సిఐ నాగేశ్వర నాయక్**

**గోపాలపురం నవంబర్ 16 సూర్య న్యూస్:** మండలంలోని కొవ్వూరు పాడు గ్రామంలో చోరీలో రూ 2,70,000, నగదు 40 కాసుల బంగారం, వెండి వస్తువులను, స్వాధీనం




చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి .నాగేశ్వర నాయక్ శనివారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని దొండపూడి గ్రామ శివారు సాగిపాడు గ్రామంలో ఎవరూ లేని సమయంలో ఇద్దరు దొంగలు మాస్కులు, టోపీలు, ముసుగులు ధరించిదొంగతనానికి ఆ ఇంటిలో కి వెళ్లి భమిడిపాటి. శారద, గరిమళ్ళ సూర్యకాంతం, తల్లి కూతుళ్ల తలపై ఇనుప రాడ్డుతో కొట్టి గాయపరిచి, ల.మూడు లక్షల 50 వేలు, 40 కాసుల బంగారం, ఇతర వెండి వస్తువులు చోరీ జరిగినట్లు పాఠకుల కు విదితమే. ఏ 1, ముద్దాయి చీకట్ల సతీష్, ఎ2, షేక్ అబ్దుల్లా బాద్షా షరీఫ్, ఏ.3 నక్క కిషోర్ బాబు, ఏ వన్ ముద్దాయి సతీష్ ను జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేసి రిమాండ్.కు పంపించినట్లు తెలిపారు. ఏ 2 ఏ 3 ముద్దాయిలను గుడ్డి గూడెం రోడ్డు కనకదుర్గ ఆలయం వద్ద అరెస్టు చేసి రిమాండ్. కు పంపించినట్లు సిఐ నాగేశ్వరావు నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే సతీష్ కుమార్, ఏఎస్ఐ కే శోభనాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 19 న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

**డిసెంబర్ 10 వరకు జిల్లా అంతటా అవగాహనా సదస్సులు**

**పారిశుద్ధ్య కార్మికులకు సన్మానాలు , ఉత్తమ టాయిలెట్లకు పురస్కారాలు: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 16సూర్య న్యూస్** ఈ నెల 19 న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు జిల్లా అంతటా "హమారా శౌచాలయ ,హమారా సమ్మాన్" పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో "హమారా శౌచాలయ హమారా సమ్మాన్" కార్యక్రమం పై ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో, జిల్లా పరిషత్ సీఈఓ, పంచాయతీ రాజ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "హమారా శౌచాలయ హమారా సమ్మాన్" కార్యక్రమాలను జిల్లా స్థాయి, నియోజకవర్గం, మండల స్థాయి, గ్రామ స్థాయిలలో నిర్వహించాలని, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యేలా చూడాలన్నారు.గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో, మండలాల్లో 19 న లాంచనంగా ప్రారంభం కావాలన్నారు..నవంబర్ 19 న టాయిలెట్లు మంజురైన వారందరికి మంజూరు లేఖలు అందించాలని కలెక్టర్



తెలిపారు.గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించి ఉత్తమ వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లకు బహుమతులను అందజేయాలన్నారు.ఆరోగ్య, అంగన్వాడీ , ఆర్డబ్ల్యుఎస్ అధికారులు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.వినియోగంలో లేని టాయిలెట్లను గుర్తించి వినియోగం లోకి తెచ్చేలా అవగాహన కలిగించడం, నిర్వహణ పై చైతన్యం తీసుకొని రావడం జరగాలన్నారు. వాటర్ ట్యాంక్ లలో నీటిని తనిఖీలు చేయాలని, పారిశుధ్యం పై , బహిరంగ మల విసర్జన పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు పనిముట్లను అందజేయడం, సన్మానించడం వంటి కార్యక్రమాలతో పాటు వారికీ ప్రభుత్వ పథకాలు అందేలా వారిని నమోదు చేసుకోవాలన్నారు.టాయిలెట్లను వాడేలా ప్రవర్తనా మార్పులను తీసుకురావాలని, ఓ.డి.ఎఫ్ కోసం కృషిచేసిన వారిని ప్రత్యేకంగా సన్మానించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలన్నిటిలో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని, వారికీ ముందుగానే ఆహ్వానాలు పంపాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశం లో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ %డ% డ్వామా ఇంచార్జ్ పిడి నాసర రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### పాముకాటు ప్రమాదానికి గురైన విద్యార్థిని పరామర్శించిన

## ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున

**ఆత్మకూరు నవంబర్ 16సూర్య న్యూస్** మండల పరిధిలో ని శ్రీపతిరావు పేటలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి 14 వతేదీన



పాఠశాల అవరణంలో పాము కాటు ప్రమాదానికి గురికావడం జరిగింది. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున ఐసా నాయకులు విష్ణు వర్ధన్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ ఉన్నప్పటికీ పాఠశాల ఆవరణంలో అక్కడక్కడ పిచ్చి చెట్లు మరియు పెద్ద పెద్ద చెట్ల మొద్దులు,రాళ్ళు ఉండడం వల్ల విషపురుగులకు నిలయాలుగా మారాయని వాటిని తొలగించాలని ఎహెమ్ కి ఐసా నాయకులు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలలో తరగతి గదులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని..మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం మరియు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో కనీసం విద్యార్థిని విద్యార్థులకు బాత్రూం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారులు డిమాండ్ చేశారు. అనంతరం పాము కాటు ప్రమాదానికి గురైన విద్యార్థిని పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోని విద్యార్థికి ఫ్రూట్స్ అందజేయడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో గౌరమ్మ పండుగ

**హొళగుంద నవంబర్16 సూర్య న్యూస్:** మండలంలోని సమ్మతగేరి,హొళగుంద, పెద్దహ్యాట్ట, మార్లమడికి, కొగిలతోట, సులువాయి, గజ్జహల్లి, వందవాగిలి, హెబ్బటం,



మార్లమడికి తదితర గ్రామాల్లో గౌరమ్మ పండుగను మహిళలు, గ్రామస్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఆలయాల్లో ఏర్పాటు చేసిన గౌరమ్మ విగ్రహాలకు కళశాలతో, చక్కెర హారతులతో మహిళలు, చిన్నారులు,యువతులు,భక్తి శ్రద్ధలతో పూజించారు. గౌరమ్మ విగ్రహాలను శనివారం రాత్రి బొట్లు,టపాకాయలు పేలుస్తూ పురవీధుల్లో ఉరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ శివారులో నిమజ్జనం చేశారు. గౌరమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామాలలో ఇంటి ఆడపడుచులు వివిధ రకాల పిండి వంటలు చేసుకుని కుటుంబ సమేతంగా పండుగను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు.


## ఘనంగా తమ్మడబోయిన అర్జున్ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 16 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ జన్మదిన వేడుకలను దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని వారి కోరారు. ఈ కార్యక్రమాల్లో మోహన్ రెడ్డి గళం వేణు,సందీప్, మనోజ్, క్రాంతి,కృష్ణ రెడ్డి,అనంత్ రెడ్డి,అనిల్ యాదవ్,వెంకట్ రెడ్డి,సైదన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లార్వా దశలోనే నిర్మూలించుట

**ప్రొద్దుటూరు నవంబర్ 16 సూర్య న్యూస్** ప్రజల ఆరోగ్యం పై దోమలు దాడిచేసి మలేరియా డెంగీ వ్యాప్తి చేస్తుంటాయి. దోమల నివారణ కోసం శనివారం మండల



పరిధిలోని అమృత నగర్ చెన్నామ రాజుపల్లె కామనూరు గోపవరం నరసింహ పురం కాకిరేణి పల్లె లలో ఉన్న కుంటలు కోనేరు లలో దోమలు వృద్ధి చెందకుండా లార్వా దశలోనే నిర్మూలించుటకు నీటిలో గంబూసియా చేపలను వదలడం జరిగింది. ఈ కార్యక్రమం లో కామనూరు వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ హెల్త్ సూపర్ వైజర్స్ బి ఏ వర ప్రసాద్ మాధవ రెడ్డి సీ హె చ్ ఓ లు రజియా సంధ్య ఆరోగ్య కార్యకర్తలు నాగసుహాసిని ప్రమీల ఆశా కార్యకర్తలు కళ్యాణి బిందు ప్రభావతి నాగలక్ష్మి మేరీ వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

## అధిక సాంద్రత గల పత్తి సాగు ఎంతో ప్రయోజనకరం

**జగ్గయ్యపేట నవంబర్ 16 సూర్యన్యూస్** అధిక సాంద్రత పత్తిసాగు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కెవికె గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే అచ్యుత రాజు



సూచించారు. మండలంలోని గండ్రాయి గ్రామంలో కెవికె ఆధ్వర్యంలో అధిక సాంద్రత గల పత్తి సాగుపై శనివారం క్షేత్ర దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ అధిక సాంద్రత గల పత్తి సాగులో ఎకరాకు 14 వేల మొక్కలు ఉంటాయని,12 నుంచి 13 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు ఈ విధానంలో సాగు చేసిన పత్తిని డిసెంబర్ తర్వాత తొలగించి మొక్కజొన్న, పెసర,మినుములు సాగు ద్వారా అధిక దిగుబడి వస్తుందని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గౌరమ్మ పండుగ

**ఆలూరు నవంబర్16 సూర్య న్యూస్:** మండలంలో ని కురుకుంద, అరికేర, కరడిగుడ్డం, ఆలూరు, తదితర గ్రామాల్లో గౌరమ్మ పండుగను మహిళలు,గ్రామస్తులు శనివారం



ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఆలయాల్లో ఏర్పాటు చేసిన గౌరమ్మ విగ్రహాలకు కళసాలతో, చక్కెర హారతులను మహిళలు, చిన్నారులు, యువతులు,భక్తి శ్రద్ధలతో పూజించారు. గౌరమ్మ విగ్రహాలను శనివారం రాత్రి బొట్లు,టపాకాయలు పేలుస్తూ పురవీధుల్లో ఉరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ శివారులో నిమజ్జనం చేశారు. గౌరమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామాలలో ఇంటి ఆడపడుచులు వివిధ రకాల పిండి వంటలు చేసుకుని కుటుంబ సమేతంగా పండుగను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు.

### హైందవ శంఖారావం బహిరంగ సభకు...

# శ్రీ మఠం పీఠాధిపతులకు ఆహ్వానం

### హైందవ శంఖారావం కో కన్వీనర్ న్యాయ కంటి భీమారెడ్డి ఆహ్వానం

**మంత్రాలయం నవంబర్ 15 సూర్య న్యూస్** జనవరి 5 న విజయవాడ లో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థుల కు ఆహ్వానించినట్లు కర్నూలు జిల్లా హైందవ శంఖారావం కో కన్వీనర్,టీటీడీ ధర్మ ప్రచార మండలి సభ్యులు, విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు న్యాయ కంటి భీమారెడ్డి తెలిపారు. శనివారం వారు సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థుల కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు మాట్లాడుతూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి, స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ దార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని సూచించారు. ,ధర్మో రక్షతి రక్షితః అన్నట్లుగా మన సనాతన హిందూ సంప్రదాయం లో హిందూ దేవాలయాలు,



మఠాలు, పీఠాలు విశ్వ వ్యాప్తంగా సమాజంలో ఉన్న విషయం అందరికీ తెలిసినదే అన్నారు. వీటిని ఆయా రాష్ట్రాలలోని ప్రభుత్వాలు చట్టాలు చేపట్టి హిందూ దేవాలయాల పైన, మఠాలపైన, పీఠాలపైన ఆధిపత్యం చలాయించడం పవిత్రమైన భారతీయ సమ్మిదానానికి చాలా విరుద్ధమైనటువంటిదని తెలిపారు. కావున హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలి అనే నినాదంతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టబోయే హైందవ శంఖారావం బహిరంగ సభకు మా తరఫున పూర్తి మద్దతు తెలుపుతూ మరియు హిందూ బంధువులు, భక్తులు, హిందూ సంఘాలు అందరూ కూడా దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించే వరకు కలసి కట్టుగా పోరాడాలని, విశ్వహిందు పరిషత్ వారికీ మా తరుపున సహాయ సహకారాలు ఎల్లా వేళల ఉంటాయి అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార మండలి సభ్యులు, మంత్రాలయం సూర్యనారాయణ చార్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు భీమ లింగారెడ్డి, శ్రీరాములు యాదవ్, మురళీధర్, సోమిరెడ్డి,సీతారాముడు, గురు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహంతో

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**హిందూపురం నవంబర్ 16సూర్య న్యూస్** జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలను సీజ్ చేయాలి. విద్యార్థికి చావుకు కారణమైన సాంస్కృతి



ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి అని ఎస్ ఫ్ ఐ నాయకులు ప్రభుత్వం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో సిఎస్సి సెకండియర్ చదువుతున్న విద్యార్థి 13వ తేదీన అదే క్లాసు కు చదువుతున్న విద్యార్థులు రక్తం వచ్చేలా కొట్టినారు. ఈ సమాచారాన్ని కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళి నారు అయినాయాజమాన్యం స్పందించకపోవడం కనీసం తల్లితండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాస్టల్లో ఉన్న విద్యార్థికి ఇంటికి పంపించడం జరిగింది కనీసం దెబ్బతిన్న విద్యార్థికి హాస్పిటల్ కూడా పంపించకుండా ఎవరికి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ విద్యార్థి చనిపోవడానికి ప్రధానమైన కారణంగా ఉందన్నారు కనుక అధికారులు స్పందించి కళాశాల యాజమాన్యం పైన కేసు నమోదు చేయాలని అదేవిధంగా విద్యార్థి చావుకు కారణమైన కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి,ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్,హుస్సేన్, నందీష్,శశి, సాయిబాబా, తరుణ్, అరవింద్, విగ్నేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఆదర్శ్, సునీల్,మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## ఎకానమీ చట్టాలు ప్రతి వ్యక్తి తెలుసుకోవాలి

### భారతదేశ యువత ఎదుగుదల బిఎస్ఎస్ లక్ష్యం

### బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్

**ఎమ్మిగనూరు నవంబర్ 16 సూర్య న్యూస్** భారతీయ సంవిధాన్ సదస్సులు బి ఎస్ ఎస్ ఎమ్మిగనూరు కార్యదర్శి కే.ఎస్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో నారాయణ కాలేజ్




విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ మంచాల లక్ష్మీనారాయణ,మాలమానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందవరం నరసప్పలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ ప్రతి భారతీయ యువత,ప్రతి విద్యార్థి రాజ్యాంగం చరిత్ర పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు,ముఖ్యంగా ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులతో పాటు ఎకానమీ చట్టాల పట్ల విద్యార్థులు పూర్తిగా అవగాహన పెంచుకొని దేశ ఆర్థిక ప్రగతివైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని కోరారు. దేశ యువత ఎదుగుదలే లక్ష్యంగా బిఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. నేటి వరకు ఎన్నోవేల మంది యువతకు మా బాధ్యతగా సంవిధాన్ గురించి అవగాహనము కల్పించామని తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచవ్యాప్తంగా 196 దేశాలు కొనియాడుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్క యువత బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, వివిధ గ్రామాల నుండి యువత పాల్గొన్నారు.

### ర్యాలీ 5 బుధవారాల కేశవ స్వామి

## ఆలయంలో భక్తులు కిటకిట

**ఆత్రేయపురం నవంబర్16 సూర్య న్యూస్:** 5 బుధవారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకు న్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనుక స్త్రీ రూపం కలిగిన స్వయంభు ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు. కార్తీక మాసం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.





ఇదే కేశవ స్వామి ఆలయం ఎదుట స్వయంభుగా వెలసిన ఉమా కమండలేశ్వర స్వామి ఆలయం శివ భక్తులతో ఆలయ ప్రాగణమంతా కిక్కిరిసిపోయింది. అర్చక స్వాములు వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో 360 ఒత్తులతో దీపాలు వెలిగించి భక్తులు కోర్కెలు తీర్చుకున్నారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వాడవాడలా తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు

**ప్రొద్దుటూరు నవంబర్ 16 సూర్య న్యూస్** మదరాసీగా పిలువబడే తెలుగువానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన మహానీయుడు స్వర్గీయనందమూరి తారక రామారావు



స్థాపించినతెలుగుదేశంపార్టీ, లక్షలాది మంది కార్యకర్తలకు, వేలాదిమంది నాయ కులకు రాజకీయ విశ్వవిద్యాల యంగా విరాజిల్లుతూ, గడిచిన 42 ఏళ్ళుగా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలుగుదేశంపార్టీ జెండా ను అత్యున్నత శిఖరాలకు చేర్చిన కార్యకర్తల కోసం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు సంక్షేమనిధిని ఏర్పాటుచేయడమే కాకుండా కేవలం ? 100 రూపాయిల పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ? 5,00,000 రూపాయిల బీమా ను అందించడమే కాకుండా సభ్యత్వ కార్డ్ వున్న వ్యక్తి చనిపోతే చనిపోయిన రోజే అంత్యక్రియల నిమిత్తం ? 10,000 అందిస్తూ, కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సహాయం అందించే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గపు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శ్రీనివాసనగర్ వీధిలో పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి, పార్టీ సభ్యత్వం గురించి వారికి వివరించిన ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు బిసిజె.వెంకటసుబ్బయ్య,బి తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బిటప్పా మహబుబ్ బాష,కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, తెలుగుయువత నాయకులు సిజె.సమర,

# సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిచంద్ర

**బిక్కవోలు నవంబర్ 16 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం కాపవరం గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సీఐ సుమంత్ సూచనలతో ఎస్సై రవిచంద్ర సైబర్ నేరాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రవిచంద్ర మాట్లాడుతూ మన అవసరాలకు అనుగుణంగా అధునాతన టెక్నాలజీలు రావడంతో మంచి ఎంత జరుగుతుందో చెడు కూడా అంతే జరుగుతుంది కొంతమంది సైబర్ నేరగాళ్ల వల్ల అనేక సైబర్ నేరాలు జరుగుతున్నాయని అది కూడా అభం శుభం తెలియని సామాన్య మధ్యతరగతి ప్రజలను సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా ప్రలోభాలకు గురిచేసి సైబర్ నేరాలకు గురి చేస్తున్నారని మీకు తెలియని ఎటువంటి నెంబర్ నుండైనా సర్వీస్ మెసేజ్ వంటి మెసేజ్లు వస్తే అవి ఓపెన్ చేయకూడదని



అదే విధంగా తెలియని వారు ఎవరైనా వాట్సాప్ ఫేస్బుక్ వంటి సాంఘిక మద్యమాలలో వీడియో కాల్ చేసిన అటువంటి కాల్ లిఫ్ట్ చేసి మాట్లాడడం ద్వారా మీ వీడియోని మార్ఫింగులు చేసి సైబర్ నేరాలకు నేరగాళ్లు పాల్పడుతున్నారని కనుక ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు ఒకవేళ సైబర్ నేరానికి గురైనచో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో సామాన్యులకు వివరించారు అంతేకాకుండా సాంఘిక మద్యమాలలో ఎటువంటి అసాంఘిక పోస్టులు లేదా చట్ట వ్యతిరేక పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు పోలీస్ సిబ్బంది మరియు బలభద్రపురం కాపవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్సీ మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమితులైన

# వేమగిరి వెంకట్రావు కి సన్మానం

**కొవ్వూరు నవంబర్ 16 సూర్య న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మరియూ ఎం ఈ ఎఫ్ నాయకులు మరియు నియోజక వర్గం యొక్క మూడుమండలాల



తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు ద్వారా నాన్ను ఎస్సీ మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు చిరు సత్కారం ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి , ఐటి మినిష్టర్ నారా లోకేష్కి , రాష్ట్ర పార్టీ అధ్యక్షుయలైన పళ్ళా శ్రీనివాసరావు కి పెండ్యాల అచ్చిబాబు కి ,ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కి , 2 మేన్ కమిటీ సభ్యులు , జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదిరి కి కంఠమణి రామకృష్ణ కి కృతజ్ఞతలు తెలియపరుచుకున్నిఅలాగే నాకు ఈ సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు మరియు తెలుగుదేశం పార్టీ మాదిగ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటూ పార్టీ నన్ను నమ్మి కల్పంచిన ఇ భాద్యతను అత్యంత భాత్యతగా నిర్వర్తించగలవాడనని సవినయంగా విన్నవించుకుంటూ వేమగిరి వెంకట్రావు కొవ్వూరు నియోజక వర్గం ప్రజలు అందరికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అని తెలిపారు .

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

**రుద్రవరం నవంబర్ 14 సూర్య న్యూస్** వ్యాధి నిరోధక టీకాల వినియోగంపై గర్భిణీలు బాలింతలకు శనివారం అవగాహన కల్పించడం జరిగిందని ఆలమూరు వైద్యాధికారి



అమర్నాథరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలను వేయించుకోవాలన్నారు. టీకాల పై అవగాహన లేకపోవడంతోనే అనేకమంది రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రతి బుధవారం శనివారం ప్రభుత్వం ఉచితంగా అందించే వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు ప్రభుత్వం సూచించిన ప్రకారము తప్పనిసరిగా టీకాలను వేయిస్తే పిల్లలు ఆరోగ్యంగానూ బలంగాను ఉంటారని ఆయన తెలిపారు.

# హలో మాదిగ – చలో విజయవాడ

### ఎమ్మార్పీఎస్ పిలుపు

**జగ్గయ్యపేట నవంబర్ 16 సూర్యన్యూస్** ఈ నెల 20న విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరుగుసభకుముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నమాదిగల ఆత్మగౌరవ




సభకు ప్రతి గ్రామం నుంచి మాదిగలు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు.శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఆదూరి నాగమల్లేశ్వరరావు మాదిగ,ఎమ్మెస్పీఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి దావీదు మాదిగ ,నాయకులు అన్నేపాక పవన్ కార్తీక్ మాదిగ తదితరులు జగ్గయ్యపేట మండలం షేర్ హమ్మద్పేట, అనుమంచిపల్లి,గండ్రాయి,మల్కాపురంవత్సవాయి మండలం మంగోల్లు గ్రామాల్లో పర్యటించి విజయవాడ సభకు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు.

### అమ్మవారి దేవస్థానం నందు జల ప్రసాదం

# మినరల్ వాటర్ ప్లాంట్ లు ప్రారంభోత్సవం

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్16 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో ని తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు తిరుపతమ్మ అమ్మవారి జల ప్రసాదం మినరల్




వాటర్ ప్లాంట్ .4 ప్రారంభోత్సవం ఆదివారం జరుగును. ఈ ప్రారంభోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వానించిన దేవస్థానం ఈవో మరియు డిప్యూటీ కమిషనర్ బి .హెచ్. ఎస్ ఎన్ కిరణ్ కుమార్. మరియు దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాస్ మరియు పాలక మండల సభ్యులు ఈ కార్యక్రమానికి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగును.ఈ కార్యక్రమానికి వారిని ఆహ్వానించారు.ఈ ప్రారంభోత్సవం ఆదివారం ప్రారంభోత్సవం జరుగునుఈ వాటర్ ప్లాంట్ దాతలు దివిస్ లేబరేటరీ. లిమిటెడ్ వారి సహారాలతో ఈ వాటర్ ప్లాంట్ నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు గ్రామ పెద్దలు దేవస్థానం పాలకమండలి సభ్యులు భక్తులు వేలాదిగా పాల్గొన నున్నారు.కోరిన దేవీస్థానం కార్యనిర్వాహణాధికారి మరియు పాలకమండలి చైర్మన్ పాలకమండలి సభ్య లుపాల్గొన్ననున్నారు.

# దేవుడు భూమికి పట్టాదారి పాసుబుక్ ఇప్పించండి

### దేవాదాయ శాఖ ఈవో భాస్కర్

**బిక్కవోలు నవంబర్ 16సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో కొలువైయున్న శ్రీ లక్ష్మీ నారాయణస్వామి



దేవస్థానమునకు సంబంధించిన0.32 సెంట్లు వ్యవసాయ భూమి కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ ఆర్ఎస్ నెంబర్ 542/14,540/4 లో ఉన్నది ఆ భూమికి పట్టాదార్ పాస్ బుక్ ఇప్పించవలసిందిగా ఆలయ ఈవో అంకెళ్ళ భాస్కర్ గొల్లలమమిడాడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని సంబంధిత అధికారులకు పట్టాదారి పాస్ బుక్ కొరకు దరఖాస్తు చేయడమైనది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవస్థానమునకు బహిరంగ వేలం ద్వారా 32 సెంట్లు పంట భూమి కొనుగోలు చేయడం జరిగిందని అప్పటినుండి పట్టాదారి పాస్ బుక్ రెవెన్యూ శాఖ ఇవ్వలేదని కనుక ఇప్పుడు దరఖాస్తు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# ప్రయివేటు పాఠశాల ఇష్టా రాజ్యం..!

### క్వాలిఫై లేని టీచర్లు..విద్యార్థుల భవిష్యత్ పై ..గంధరగోళం

### ఫీజుల కోసమే ప్రయివేటు బడులు.. చూసి చూడనట్లు విద్యాశాఖ,ఇతర అధికారులు

**మహబూబాబాద్ నవంబర్ 16 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు అనుమతులు లేకుండా జిల్లా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాఠశాల అనుమతి ఒక పేరుమీద ,కొనసాగేది మరోపేరుతో నడుస్తున్నాయి. పాఠశాలకు అనుమతి కావాలంటే మౌళిక వసతులు,ఆట స్థలం ,మంచి వెలుతురు గాలి ఉండే గదుల నిర్మాణాలు,సరైన క్యాలిఫైడ్ బోధన సిబ్బంది ఉంటేనే జిల్లా విద్యాశాఖ అనుమతి మంజూరి ఇవ్వాలి.మండలంలోని పాఠశాలలకు సరైన అనుమతుల ప్రమాణాలు లేవు.ప్రయివేటు పాటశాల యాజమాన్యాలు ఫిజికల్ ఫిట్ నెస్ లేని వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్థున్నారు.వాహనాలకు సరైన దృవపత్రాలు లేకుండా కనీసం డ్రైవర్ లకు కూడా డ్రైవింగ్ లైసన్సు లేకుండా మండల అధికారులను మ్యానేజ్ చేస్థూ నడిపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.రోడ్డు ట్రాన్సోపోర్టు అధికారులు కూడా పాఠశాలలు నడిపిస్థున్న






వాహనాలపై దృష్టి పెట్టడం లేదంటే వీరు ఎవరెవరిని ప్రభావితం చేస్థున్నారనేది అర్థమవుతుంది. మండలంలో అయిదు ప్రయివేటు పాఠశాలలో విద్యార్థుల కు బోధానా సిబ్బంది కూడా కనీస విద్యార్హత లేకుండా పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివిన వారిని నియమించుకొని నెలకు 7 నుండి 8 వేల రూపాయలు జీతాలు ఇస్తూ, పిల్లల పేరెంట్స్ వద్ద పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతి పాటశాలలో విద్యార్థులు ఆదార్ అనుసంధానం చేసి మండల విద్యాశాఖ అధికారికి సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ,అవేమి నమోదు చేయకుండా గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్నారు. వీటన్నింటినీ తనిఖీ చేయవల్సిన విద్యాశాఖ అధికారులు సరైన సిబ్బంది లేక పర్యవేక్షణ కరువై ప్రయివేటు పాటశాల యాజమాన్యం ఆడింది ఆట పాటగా మారింది. పాఠశాల అనుమతి తీసుకున్న యాజమాన్యం లు రిజిష్టర్ లలో విద్యార్థుల అడ్మిషన్ల వివరాల పేర్లు నమోదు చేయడం లేదని పక్కా సమాచారం. సంబందిత పాఠశాలలో చదువకుండానే, టీసీలు పైసలు తీసుకొని చదువుకున్నట్లు పత్రాలు ఇస్థున్నట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి.ఫిట్ నెస్ లేని వాహనాలలో విద్యార్థులు ప్రమాదానికి గురి జరుగరానిది జరిగితే ఎవరు బాధ్యులు,దీనితో ప్రయివేటు పాఠశాలల మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.దీనిపై మండల విద్యాశాఖ అధికారి ఎమ్ ఇ ఓ దేవేంద్రాచారి ని వివరణ కోరగా మండలంలో ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులు,బోధనా టీచర్స్ సమాచారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని ,అలా లేకుండా నిర్వహిస్థున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియచేసి యాక్షన్ తీసుకుంటాం అన్నారు.

### జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన

# భూక్యా ప్రవీణ్ నాయక్

**ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాంట్ లోన్లు మంజూరు కావడం లేదు**

**ఎస్సీ ఎస్టీ బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ప్రవీణ్ నాయక్**

**సానుకూలంగా స్పందించిన ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్**

**సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ**

**మహబూబాబాద్ నవంబర్ 16 సూర్య న్యూస్:**–మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట – గంధంపల్లి గ్రామలలో శనివారం జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్



జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపేట గంధంపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, కొంతమంది ఎస్సీ ఎస్టీ నాయకులు ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసి ఏజెన్సీ ప్రాంతంలో నివసించే నిరుద్యోగ యువతీ యువకులకు కొత్త లోన్ల మంజూరు చేయడంలో బ్యాంకు మేనేజర్స్ జాప్యం చేస్తున్నారని అలాంటి వారితో మాట్లాడి ఎస్టీ నిరుద్యోగ యువత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ విషయంపై ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఏ బ్యాంకులోనైనా షూరిటీ లేకుండా పది లక్షల వరకు లోన్ మంజూరు చేయాలనీ, మొదట మీరు బ్యాంకులో దరఖాస్తు చేసుకోండి. ఎవరైనా జాప్యం చేస్తే నన్ను సంప్రదించాలని తెలిపారు. ఇదొక్కటే కాదు గ్రామంలో ఏదైనా వీధి లైట్స్, సైడ్ కాల్వల ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువకుల ఎలాంటి సమస్యలైన నన్ను సంప్రదించండని, మీ సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ నాయకులు పుల్లూరి బాలరాజు, కొల్లిపాక రవి, మరికంటి శ్రీను, ధార రఘుపతి, బలుసు రాము, బోడ సాయి,గట్టు శ్రీను, బుర్ర దుర్గ రావు, ప్రశాంత్, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు..

### మొట్ల తిమ్మాపురం బ్రిడ్జి నిర్మాణ పనులను

# పరిశీలించిన ముల మధుకర్ రెడ్డి

**నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్**

**మహబూబాబాద్ నవంబర్ 16 సూర్య న్యూస్:**– ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనలో భాగంగా వారి ఆదేశాల మేరకు బయ్యారం మండలంలోని మెట్ల



తిమ్మాపూరం బ్రిడ్జి నిర్మాణ పనులను,పలు రోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మధుకర్ రెడ్డి సందర్శించారు.రోడ్లు, బ్రిడ్జిలు పనులు ఎంతవరకు పూర్త య్యాయో తెలుసుకొని ఆ పూర్తి వివరాలను ఒక నివేదిక రూపంలో ఎమ్మెల్యే కి సమర్పించనున్నారు.గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తో పాటు మాజీ వైస్ ఎంపీపీ,సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి,కాంగ్రెస్ నాయకులు గట్ల గణేష్ పాల్గొన్నారు.

### భాకరాపేట అడవుల్లో...

# 10ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**ఒకరు తమిళ స్మగ్లర్స్మగ్లర్ అరెస్ట్ : టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్**

**చిన్నగొట్టిగల్ నవంబర్ 15 సూర్య న్యూస్** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశం లో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ టీమ్ స్థానిక అటవీ అధికారులతో కలసి శ్రీవారి మెట్టు నుంచి కూంబింగ్ చేపట్టగా చంద్రగిరి చీకటీగల కోన వద్ద శనివారం ఉదయం కొంతమంది ఎర్రచందనం




దుంగలను మోసుకుని వస్తూ తారాసపడటంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా దుంగలు పడేసి వారు పారిపోయారు. అయితే ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడులోని తిరువన్నామలై జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. అతనిని అరెస్టు చేసి, 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సీహెచ్ రఫీ తెలియజేశారు.

### గిరిజన బతుకులు మారాలి అంటే

# విద్య ఆయుధం

**ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్**

**కొడవలూరు నవంబర్ 16 సూర్య న్యూస్** గిరిజనులు ఆదివాసీల బతుకులు మారాలంటే విద్య తోనే సాధ్యమని ఎస్ టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ చెప్పారు. ఆయన





శనివారం నాడు కొడవలూరు మండ లంలోని చంద్రశేఖర పురం ఏకలవ్య పాఠ శాలలో నెలకొనిన సమ స్యలను ఆయన పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విద్య కోసం, సంక్షేమం కోసం వేల లక్షల కోట్లు ఖర్చు పెడుతుందన్నారు. అలాంటి వాటిని గిరిజనులు ఆదివాసీలు అందిపుచ్చుకోవాలన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీటి సమస్య, బాత్ రూముల సమస్య, ఫ్యాన్లు లైట్లు కొరత ఉన్నాయన్నారు. విద్యార్థుల భోజనంలో కూడా నాణ్యత లేదన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత మంత్రి ముఖ్య మంత్రి కి నివేదిక సమర్పించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యానాదుల సంఘం నాయకులు కేసి పెంచలయ్య, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఎమ్మార్వో స్ఫూర్తి రెడ్డి, ఈవోపీఆర్డి సాయిప్రసాద్,ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.


# వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల కిటకిట

### శనివారం ఒక్కరోజే 36 లక్షల 66000 ఆదాయం

**ఆత్రేయపురం నవంబర్16 సూర్య న్యూస్:** వాడపల్లి వెంకన్న ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అధికారులు తెల్లవారుజామునే 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచారు. అర్చక స్వాములు వేదమంత్రాలతో స్వామివారి మేలుకొలుపు హారతులు సమర్పించి భక్తులకు ఆ స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. దర్శనానికి వచ్చిన భక్తులు కార్తీక మాసం కావడంతో 360 ఒత్తుల దీపారాధనలు భక్తులు వెలిగించారు. ముందుగా విశిష్ట పుణ్య గోదావరిలో స్నానం ఆచరించి తలనీలాలు అర్పించారు. అనంతరం ఆలయం చుట్టూ గోవిందా గోవిందా అంటూ ఏడు ప్రదక్షిణాలు చేశారు. స్వామివారిని దర్శించి వారి మొక్కుబడును చెల్లించుకున్నారు. మరి కొంతమంది భక్తులు సుధీర ప్రాంతాల నుండి రాత్రి వేళలో కాలనడకన నడిచి వచ్చి మరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వారి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఆత్రేయపురం ఎస్ఐ రాము వారి సిబ్బందితో దొంగతనాలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక బందోబస్తు కల్పించారు. అలాగే ప్రత్యేక వివిధ దర్శనాలు, ప్రసాదాలు ద్వారా మొత్తం 36 లక్షల 66వేల 449 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.







# అక్రమ మద్యం విక్రేతల పట్టివేత

**జగ్గయ్యపేట నవంబర్16 సూర్యన్యూస్** జగ్గయ్యపేట ఎక్సయిజ్ సీఐ ఆధ్వర్యంలో శనివారం జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట పట్టణంలో అక్రమ మద్యం విక్రేతలపై దాడులు నిర్వహించి బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మనబోయిన వెంకటేశ్వర్లు నుండి 40 తెలంగాణా మద్యం బాటిల్స్ ను స్వాదినపర్చుకొని అతనిపై కేసు నమోదు చేశారు. అలాగే జగ్గయ్యపేటకు చెందిన ఉప్పు వెంకట్రావు నుండి 15 తెలంగాణ మధ్యం బాటిల్స్ ను స్వాదినపర్చుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడులలో జగ్గయ్యపేట ఎక్సయిజ్ ఎస్ఐ మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



### వర్షాలకు పంట నష్టం జరిగిన

# రైతులను ఆదుకుంటాము

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల నవంబర్ 16సూర్య న్యూస్** నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ నియోజకవర్గంలోని మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, తదితర వారితో ఫోన్ ద్వారా సమీక్ష చేశారు. పలు గ్రామాల్లో రైతులు పండిస్తున్న పంట చేతికొచ్చే సమయంలో వర్షం వచ్చి పంట నష్టం జరిగినది. ధాన్యం తడిసిపోయినది. అలాగే పంట వంగడాలు వంగి పోయినాయి. వర్షాలకు పంట నష్టం జరిగిన ప్రతి రైతు పేరు నమోదు చేసి, జరిగిన పంట నష్టం అంచనా వేసి నివేదికలు పై పంపవలసినదిగా అధికారులను ఆదేశించారు. పంట నష్టం జరిగినా రైతులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.



### కార్తీకమాసం సందర్భంగా వృద్ధాశ్రమంలో

# శ్రీరామ్ ఫౌండేషన్

**రాయదుర్గం నవంబర్ 16 సూర్య న్యూస్** కార్తీకమాసం సందర్బంగా గుమ్మగట్ట మాజీ డీలర్ చెన్నమల్లప్ప వారి సహకారంతో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో. శనివారం రాయదుర్గం పట్టణంలోని శివరుప్రాంతం శ్రీరామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష మాట్లాడుతూ. కార్తీకమాసం సందర్భాన్ని ఆకలి తీర్చే ఓ పుణ్యకార్యక్రమం అవ్వాలని వారు మమ్మల్ని సంప్రదించి ఈ గొప్ప కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. అలాగే మీరు కూడా ఇలాంటి బహుగొప్ప కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మాజీ డీలర్ చిన్న మల్లప్ప కుటుంబ సభ్యులు , శ్రీరామ్ ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారని తెలిపారు.




# చికిత్స పొందుతూ మహిళా మృతి

**హొళగుంద నవంబర్ 16 సూర్య న్యూస్:** మండలంలోని గజ్జహల్లి గ్రామంలో ఈనెల 14వ తేదీన కురువ అనసూయ పొలంలో కలుపు తీస్తూ పనిచేస్తుండగా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆమెపై పిడుగు పడటంతో ఆమెను చికిత్స నిమిత్తం మొదట ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఓమ్ని హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ ఆమె శనివారం మృతి చెందినట్లు ఎస్సై బాల నరసింహులు తెలిపారు. మృతురాలి భర్త కుబేర స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# పత్రికా దినోత్సవం

**చర్ల నవంబర్16 సూర్య న్యూస్:** సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ అద్యక్షుడు జవ్వాది మురలీకృష్ణ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దొడ్డా ప్రభుదాస్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పిటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్లడంలో పత్రికలు ముందుంటాయన్నారు. పత్రి ఒక్కరూ పత్రికల విలువలను పెంపొందించేలా మెలగాలన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సుతార్ రుషికుమార్, బొబ్బిలిపాటి రవికిరణ్, బలుసుపాటి వినోద్ కుమార్, రాజేష్, మచ్చా రాజ పాల్గొన్నారు.



# అయినవిల్లి విఘ్నేశ్వర స్వామికి భక్తులు విరాళం





**ఆత్రేయపురం నవంబర్16 సూర్య న్యూస్:** రాష్ట్రాల్లో గణనాధుని ప్రాచీన ఆలయాలు ఎన్నో ఉన్నాయి. కాణిపాకం తర్వాత అంతటి ప్రాశస్త్యం కలిగిన ఆలయం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం. అయినవిల్లి మండలం అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి అన్నప్రసాద ట్రస్ట్ అభివృద్ధికి తాళ్ళరేవుకు చెందిన సామా సూర్య ప్రకాష్ 10,224 రూపాయలు విరాళంగా ఆలయంలో అందజేశారు. విరాళం దాతకులు ఆశీర్వచనం ప్రత్యేక పూజలు చేసి శ్వాస వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఆల ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీమంత్రి శంకర్ నారాయణను అడ్డుకుంటే...

# మాజీ మంత్రి ఉషశ్రీ ని అడ్డుకుంటాము

వానవోలు ఉప సర్పంచ్

**గోరంట్ల నవంబర్ 16 సూర్య న్యూస్** పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఉషశ్రీ వర్గం నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ పైన వారి వర్గం పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వానవోలు ఉపసర్పంచ్ బుల్లెట్ బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి శంకర్ నారాయణ దగ్గర పని చేశాను మరియు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఎలక్షన్ లో చురుగ్గా పాల్గొన్నాను నా మీద గోరంట్ల పోలీస్టేషన్లో కేసు నమోదు అయిందన్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి శంకర్ నారాయణ పెనుగొండ సోమందేపల్లి ఎంపీపీ లు మరియు గోరంట్ల వైసిపి నాయకులతో కలిసి వచ్చి గోరంట్ల పోలీస్ స్టేషన్ కి సిఐ బోయ శేఖర్ తో చర్చించి నాకు బెయిల్ ఇప్పించడం జరిగింది నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను కాబట్టి శంకర్ నారాయణ వచ్చి బెయిల్ ఇప్పించాడు అది మీకు తప్పు అనిపిస్తుందా ఉషమ్మ కోసం పార్టీలో పని చేసాము ఉషశ్రీ వచ్చి మాతో పరామర్శించొచ్చు కదా ఎందుకు రాలేకపోయారు శంకర్ నారాన్ని అడ్డుకుంటాం అనడం సిగ్గుచేటు మీరు మాజీ మంత్రి శంకర్ నారాయణ అడ్డుకుంటే మేము కూడా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ని అడ్డుకుంటామని బుల్లెట్ బాబు హెచ్చరించారు.



### శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు కుటుంబ సభ్యులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 16 సూర్య న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారినీ దర్శించుకున్న ఎంపీ





అంబికా లక్ష్మీనారాయణ మరియు వారి కుటుంబ సభ్యులు అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అదేవిధంగా దీప జ్వాలన వెలిగించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అలాగే మండలం లోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం స్పందించారు ఆలయ కమిటీ వారు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను శాలవాలతో సత్కరించి ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు కోరడం జరిగిందని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి కే ఎస్ అంబికా టీం సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై

# చర్యలు తీసుకోండి

**రాయదుర్గం నవంబర్ 16 సూర్య న్యూస్** పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ను కలిసిన. సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం నాదల్. అనంతపురం జిల్లా లోని అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతం రాయదుర్గం నియోజవర్గంలోని భారీ విద్యుత్ గాలి మరలు, భారీ పరిశ్రమలు స్థాపించడానికి, రిజర్వాయర్లు, గనులు అందుబాటులో ఉన్నవి కనుగా. ప్రస్తుతము మా స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ డి హీరహాల్ మండలంలోని స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై ప్రయత్నిస్తున్నాము అని అన్నారు , ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మా వంతు అన్ని రకములుగా నాయకులను గెలిపించుటకు కృషి చేశామన్నారు. మన కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల వరద ఇస్తుంది అన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు కృషితో గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్, కార్ల తయారీ పరిశ్రమ, నీ పాన్ స్టీల్ వంటి పెట్టుబడులు తో రాష్ట్రం భారీ అభివృద్ధి జరుగుతోందని తమ రాయదుర్గం నియోజకవర్గం కు ఇటువంటి భారీ పారిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలని, నియోజకవర్గాన్ని మెకానిజం అభివృద్ధి చెందించాలని, రైల్వే బెంగుళూరు జాతీయ రహదారి ఉన్నది, ఉతకల్లు రిజర్వాయర్ ద్వారా, ఓబులాపురం గనులతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనకు పార్లమెంట్లో ప్రస్తావన చెయ్యాలని నాదల్ తెలిపారు. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్లో ప్రస్తావిస్తామని. కేంద్ర మంత్రులతో నారా లోకేష్ చర్చిస్తానని ఎంపీ నాదల్ కు హామీ ఇచ్చారన్నారు.



### దేవర 50 రోజులు.. రచ్చ లేపుతున్న

# గుంతకల్లు నందమూరి ఫ్యాన్స్

**గుంతకల్లు నవంబర్ 16 సూర్య న్యూస్ :** జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్లో వచ్చిన చిత్రం దేవర. ఈ చిత్రం సెప్టెంబరు 27వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సూపర్ హిట్ కొట్టింది. ఇపుడు ఈ చిత్రం విజయవతంగా దేవర సినిమా 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం గుంతకల్లు పట్టణంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అర్ధ శత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కెవిపిఎస్ సినిమా థియేటర్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సినిమాలో తమ అభిమాన నటుడి నటనా కౌశలాన్ని ప్రశంసించారు. అనంతరం కెవిపిఎస్ థియేటర్ మేనేజర్ ఖాజా మొయినుద్దీన్ జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులకు షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు పక్కీరప్ప, ఉపాధ్యక్షుడు తిమ్మప్ప, కార్పెంటర్ బషీర్, చికెన్ చంద్ర ,శివ, అంజి, బాల నరేష్, సురేష్, కరుణ, చంద్రశేఖర్, రామకృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.





# దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

**రాయదుర్గం నవంబర్ 16 సూర్య న్యూస్** పట్టణంలోని 22 వార్డులో వెలసిన శ్రీ మైలార లింగస్వామి దేవస్థానం పునః నిర్మాణం కోసం ఆదివారం ఉదయం భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా వెలిసిన మైలార లింగస్వామి ఆలయం స్థలంలోనే నూతన దేవాలయాన్ని నిర్మించడానికి లక్షలాది రూపాయలతో ఆలయ నిర్మాణం నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. అంబేద్కర్ నగర్ ఫస్ట్ క్రాస్ నందు ఉదయం 9 గంటలకు భూమి పూజ చేయనున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులు హాజరు కావలసిందిగా వారు కోరారు.

### భారీగా బయలుదేరిన...

# ఎమ్మార్పీస్ నాయకులు

**పామిడి నవంబర్ 16 సూర్య న్యూస్** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకుడు మాదిగ మందకృష్ణ అనంతపురంలో మాదిగల కోసం సమ్మేళనం చేపట్టి సభ నిర్వహించిన సంగతి తెలిసినదే అందులో భాగంగానే జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో పామిడి పట్టణం నుండి భారీగా బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగల కోసం ప్రాణం ఉన్నంతవరకు పాటుపడతానని ఎమ్మార్పీఎస్ స్థాపించిన రోజే చెప్పాడు ప్రాణం ఉన్నంతవరకు మీకోసం పనిచేస్తానని దానికి అనంతపురంలో నిర్వహించిన సభే ఉదాహరణ ఏది ఏమైన ఎన్ని కష్టాలు ఉన్నా ఎవరు ఏమి అన్నా కూటమి గెలుపు కోసం పనిచేసిన ఎక్కడ కూడా ఎవరికి తలవంచక కూటము గెలిపిస్తానని దిశగా అడుగులు వేసి పనిచేసిన ఏకైక వ్యక్తి ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుమార్ స్వామి, సీనియర్ నాయకుడు మధుసూదన్, రామాంజనేయులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులు ఐఏఎస్ అధికారులుగా ఎదగాలి

గిరిజన విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కాఫీ..జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు నవంబర్ 16సూర్య న్యూస్:** గిరిజన విద్యార్థులు ఐఏఎస్ అధికారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో లోచలపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల, తలార్ సింగి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో కలిసి కాఫీ తాగారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు చేస్తున్న వృత్తులపై పిల్లలకు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతుంటారని వారికి సహాయకారిగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన గురించి చెబుతూ నేను రైతు కుటుంబం నుంచి వచ్చానని చెప్పారు. స్వగ్రామం చెన్నైలోని మానూరు గ్రామమని అన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదివానని చెప్పారు. కొంతకాలం ఒక కంపెనీలో విధులు నిర్వహించాలని అనంతరం సివిల్స్ కు ప్రిపేర్ అయ్యానని తెలియజేశారు. సివిల్స్ సర్వీసెస్ కు దేశవ్యాప్తంగా 12 నుండి 13 లక్షల మంది హాజరవుతారని సివిల్స్ లో సాధించిన ర్యాంకుల ఆధారంగా సర్వీసులు వస్తాయని ఐఏఎస్ ఐపీఎస్ , ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారిగా నియమిస్తారని చెప్పారు. తనకు ఇద్దరు అన్నలు ఒక సోదరి ఉన్నారని తెలియజేశారు. అన్నలు డిగ్రీ వరకు చదువుకుని స్వగ్రామంలో వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. సోదరికి వివాహం జరిగి చెన్నైలో ఉంటున్నారని చెప్పారు. క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడలు ఆడతానని అన్నారు. విద్యార్థులు ఆడుతున్న క్రీడల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ్య పుస్తకాలు కాకుండా ఏ ఏ పుస్తకాలు ప్రశ్నించారు. ఇప్పటినుండి పుస్తకాలు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఎంతో హితవు పలికారు. అనంతరం విద్యార్థులకు డిక్షనరీలను, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను పంపిణీ చేశారు. కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి శనివారం విద్యార్థులతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్. రజిని, లోచలపుట్టు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లపై

# మేధో మథనం

**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమావేశం**

**రాబోయే 2027 పుష్కరాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు**

**నియమించిన కమిటీ లు ముందస్తు కార్యాచరణ:జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 16 సూర్య న్యూస్:** రాబోయే 2027 పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని, అందుకు అనుగుణంగా నియమించిన కమిటీ లు






ముందస్తు కార్యాచరణతో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఇప్పటి నుంచే ఏర్పాట్ల కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గోదావరి పుష్కర ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత కమిటీలు వారు చేపట్ట వలసిన కార్యాచరణపై కలెక్టర్ పి. ప్రశాంతి, జేసీ చిన్నరాముడు, మున్సిపల్ కమీషనర్ కేతన్ గార్గ్, డి ఆర్ ఒ సీతారామ మూర్తితో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు సంబంధించి శాఖల వారీగా చేపట్టే పనుల ప్రాధాన్యతా క్రమంలో సంబంధించి ఒక్కొక్క కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్, హెల్త్ అండ్ శానిటేషన్, హెల్త్, ఫుడ్ కమిటీ, సర్వేలెన్స్ కమిటీ, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, పుష్కర్ నగర్ కమిటి, డిజాస్టర్ కమిటీ, ఎన్ జి ఒ, పర్యాటక సాంస్కృతిక కమిటి, ప్రోటోకాల్, ఎగ్జిబిషన్, చైల్డ్ అండ్ లేబర్ కమిటి, టెలి కమ్యూనికేషన్ కమిటిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా కమిటీలు చేపట్టే ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ను సమగ్రంగా సిద్ధంచేయాలని ఆదేశించారు. రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీ ల పరిధిలో మునిసిపల్ శాఖల అధికారులు, కొవ్వూరు, రాజమహేంద్రవరం ఆర్డీవోలు రూరల్ ప్రాంతాలలో చేపట్ట వలసి అంశాల పై ప్రెజెంటేషన్ సిద్ధంచేయాలన్నారు. ట్రాఫిక్ కమిటి పై సమీక్షిస్తూ గత పుష్కరాలు కంటే పాపులేషన్, ట్రాఫిక్, వాహనాలు పెద్ద ఎత్తున సుమారుగా పది రెట్లు పెరిగాయన్నారు. అందుకు తగ్గట్టు గా ట్రాఫిక్ , రైల్వే , బస్సు ప్రయాణికులు, అంతర్గత రహదారులు పుష్కరాలకు వచ్చే యాత్రికులను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్టు కార్యాచరణ సిద్ధం చెయ్యాలన్నారు.హెల్త్ అండ్ శానిటేషన్ కమిటీ 24/7 పుష్కరఘట్స్ లోను, రహదారులు శానిటేషన్ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలని, విధులు నిర్వహించేందుకు ఇతర ప్రాంతాలు నుంచి వారికి వసతి, ఫుడ్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, అడిషనల్ ఎస్పీ ఎల్ %డ%ఒ ఏ. వి. సుబ్బారావు, డిటిఓ ఆర్. సురేష్, ట్రాఫిక్ డిఎస్పి ఎం వెంకటేశ్వర్లు, కొవ్వూరు ఇంచార్జి ఆర్డీవో రాజమండ్రి కేఎల్ శివ జ్యోతి, రాజమండ్రి ఆర్డిఓ ఆర్ కృష్ణ నాయక్,ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్ వి బి రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ఎం. అజయ్ బాబు, ఎన్‌హెచ్. ఎఇజి.సాయినాథ్, జిల్లా టూరిజం అధికారి పి. వెంకటాచలం, డిసిహెచ్ఎస్ డా. ఎన్ .పద్మశ్రీ రాణి, డీఐపీఆర్వో శిహెచ్ శ్రీనివాస్, డీపీఆర్వో మున్సిపల్ కమిషనర్ నిడదవోలు టి ఎల్ పి ఎస్ ఎస్ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పంట కాలువల కూడికతీత

**విడవలూరు నవంబర్ 16 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తన సొంత నిధులతో ఈ పి ఆర్ ఫౌండేషన్ ద్వారా మండలములోని వావిళ్ళ పంచాయతీలో



రైతు పొలాల్లోనే పంట కాలు వలకు పూడికులు తీస్తున్నారు. గత వారం రోజుల నుంచి ఈ పంచాయతీలోని రైతుల పొలాల్లోని పంట కాలువలకు పూడికులు తీయడంతో తమ పొలాలకు సాగునీరు పుష్క లంగా అందుతుందని రైతులు భావించి ఎమ్మెల్యేకు అభినం దనలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో పాలకులు పంట కాలువలకు పూడికలు తీయకపోవడంతో సాగునీటి కోసం రైతులు అష్ట కష్టాలు పడ్డారని వారు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పాలన లో అలాంటి కష్టాలు లేకుండా రైతులు, ప్రజల కష్టాలను తీర్చుటలో ముందుంటుందని కొనేయాడారు. ఈ కార్యక్రమంలో వావిళ్ళ మాజీ సర్పంచి వేటూరి హరి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు

# ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వినతి

**వైసీపీ సోషల్ మీడియా అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలి**

**దిశా చట్టం నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబరు 16 సూర్య న్యూస్:** వైసీపీ పాలనలో కల్తీ మద్యం మృతులపై అసెంబ్లీలో మాట్లాడిన నాటి ఎమ్మెల్యే, తన సతీమణి ఆదిరెడ్డిభవాని పైన, తన



కుటుంబంపైనా దుష్ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా అరాచక మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గత ఐదేళ్లలో టీడీపీ, జనసేనలో యాక్టివ్ గా ఉండే కీలక నాయకులపై వైసీపీ సోషల్ మీడియాలో అసభ్యకర, అభ్యంతరకర పోస్టులతో ఇబ్బంది పెట్టారని, ఒక క్రైం సిండికేట్ గా తయారై ఇవన్నీ చేశారని తెలిపారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చేసుకున్న వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి గురించి నాడు మహిళా ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని అసెంబ్లీలో ఎత్తి చూపారని, దీంతో వైసీపీ సోషల్ మీడియా ద్వారా ఎమ్మెల్యే భవానితోపాటు తమ కుటుంబాన్ని కూడా దారుణంగా ట్రోల్ చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ దృష్టికి తీసుకెళ్లారు. నాటి స్పీకర్ తమ్మినేని సీతారాంకు రికార్డుడుగా ఫిర్యాదు చేసినా చర్యలు లేవని, రెండుసార్లు తాము కూడా మాట్లాడినా తమ్మినేని సీతారాం పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ యాడికి వారి ఆధ్వర్యంలో

# మాతృ శ్రీ హాస్పిటల్ గుత్తి వారి సహకారంతో ఉచిత శస్త్ర చికిత్స వైద్య శిబిరం

**యాడికి నవంబర్ 16 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ నందు ఆదివారం ఉచిత శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ శస్త్ర చికిత్స నిపుణులు ప్రశాంత్ రెడ్డి , స్త్రీల వైద్య నిపుణులు గైనకాలజిస్ట్ డాక్టర్ లలితా దేవి పాల్గొంటారు. ఈ శిబిరంలో




హెర్నియా, అపెండిసైటిస్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్, ఫిస్టులా, వరిబీజం, ఫైల్స్, సున్తీ ఆపరేషన్ చర్మ మార్పిడి, షుగర్ పండ్లు, స్త్రీలకు సంబంధించి నార్మల్ డెలివరీ, సిజేరియన్ డెలివరీ, గర్భసంచి తొలగింపు, గర్భాశయ కుట్లు, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, స్త్రీ మరియు గర్భిణీలకు ప్రత్యేక చికిత్స, తదితర వాటికి పరీక్షలు చేసి అవసరమైన పేషెంట్లకు ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు.మాతృశ్రీ హాస్పిటల్ గుత్తి నందు ఎన్టీఆర్ వైద్య సేవ కింద అర్హులైన రోగులకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు.కావున ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని అవసరమైన వారు తగిన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.శ్రీ వివేకానంద హై స్కూల్ యాడికి 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తారు అని తెలియజేశారు. కావున యాడికి మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ క్యాంపులో పాల్గొని తగిన సలహాలు సూచనలు పొందగలరని యాడికి మే ఐ హెల్ప్ ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.

## అపార్ నమోదులో జాప్యం చేస్తే సహించం

**- డిఈఓ ఎస్.శ్యామ్యూల్ పాల్**

**కర్నూలు బ్యూరో నవంబర్ 16 సూర్య న్యూస్:-** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అపార్ నమోదులో జాప్యం తగదని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఉపేక్షించేది లేదని డిఇఓ శ్యామ్యూల్ పాల్ తెలిపారు.ఈ మేరకు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఓ ప్రకటనను ఆయన విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో అపార్ నమోదు 85% చేరుకోవాలని ఈ మేరకు డిప్యూటీ డి ఓ లు ,ఎంఈఓ లు ,ప్రధానోపాధ్యాయులు, వెంటనే ఎటువంటి సమస్యలు లేకుండా నమోదు శాతం పెంచాలని పేర్కొన్నారు.అపార్ నమోదుకు సంబంధించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు స్థానిక ప్రధానోపాధ్యాయులు అలాగే ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని అపార్ నమోదును జాప్యం చేయకుండా కృషి చేయాలన్నారు. ఎఫ్ ఏ -1, ఎఫ్ ఏ- 2 ,మార్కుల నమోదు 18. 11.2024 సాయంత్రం 5.00ల లోపు పూర్తవ్వాలని పూర్తి చేయని ఉపాధ్యాయులపై సంబంధిత పర్యవేక్షణాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అపార్ నమోదులో ప్రైవేట్ పాఠశాలలు దృష్టి సారించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఎప్పటికప్పుడు ఎంఈఓ లు డిప్యూటీ డిఈవోలు ప్రధానోపాధ్యాయులు అపార నమోదు ఎఫ్ ఏ 2 మార్కుల నమోదు విషయాలపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకొని పురోగతి సాధించాలన్నారు.నమోదు ప్రక్రియ వేగవంతమవుతున్న సందర్భంలో అనుమతి లేకుండా ఎవరికి సెలవులు మంజూరు చేయబడవని వివరించారు.

## నగరములో టిడిపి పార్టీ నేతల ఆగడాలు

# రోజు రోజుకు పెరుగుతున్నాయి

**వైస్సార్సీపీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు**

**కర్నూలు నవంబర్ 16సూర్య న్యూస్** నగరంలోని సి.క్యాంపు సెంటర్ లో అక్రమంగా ఏర్పాటుచేసిన షాపులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ





ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 23 వార్డుకు చెందిన నాయకులు సమస్యను వారి దృష్టి కి తీసుకురావడంతో తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని కర్నూలు నగరం మేయర్ కు సూచించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కర్నూల్ లో ఎప్పుడు లేని విధంగా అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ స్థలాలను కబ్జా గురి అవుతున్న మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన ఆరోపించారు. కర్నూలు సీ క్యాంపు సెంటర్ లో ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే విధంగా షాప్ నిర్మాణాలను ఏర్పాటు చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.రోజురోజుకు టిడిపి నేతలు అక్రమ నిర్మాణాలకు సబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి : ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం నవంబర్ 16సూర్య న్యూస్** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ



టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు ఎరిక్షన్ బాబు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి సభ్యత్వాన్ని నమోదు చేసుకునేలా చూడాలని, సభ్యత్వం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త విధిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయంలో ఏర్పాటు చేసిన...

# అన్నసమారాధన కార్యక్రమం

**అన్నసమారాధన పాల్గొన్న జనసేన కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి**

**తూర్పుగోదావరి /సీతానగరం నవంబర్ 16 సూర్య న్యూస్:** కూనవరం గ్రామంలో శ్రీ ఉమా సహిత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన





కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించడం జరిగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో సచివాలయం 2 దగ్గర కార్తీక మాసం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వనసమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాలకు...

# ఎన్నికలు నిర్వహించాలి

**ఐదేళ్ల వైసీపీ పాలనలో పీఏసీల్లో భారీగా స్కాములు**

**స్కాములు నివారించాలంటే జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచుల పదవులకు ఎన్నికల నిర్వహించాలి**

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 16 సూర్య న్యూస్:**నేటి శాసనసభలో మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఎన్నికలు లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని



ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో 10 గ్రామాలకు విలీనం పేరుతో ఎన్నో ఏళ్లుగా ఎన్నికలు జరగకుండా నిలిచిపోయాయి అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు కాక.అటు ఎన్నికలు జరగక అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. దీనివల్ల ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణం విలీన గ్రామాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచుల పదవులు ఖాళీగా ఉన్నాయని కొంతమంది రాజీనామాలు చేయడం వల్ల, మరి కొంతమంది మరణించడం వల్ల ఈ పదవుల్లో ఖాళీలు ఏర్పడ్డాయి అన్నారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచుల పదవులకు ఎన్నికలు నిర్వహిస్తే ఆయా గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. ప్రాథమిక సహకార సంఘాలకు గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల నిర్వహించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. దీనివల్ల ఆయా సంఘాల్లో భారీ ఎత్తున అవినీతి పెరిగిపోయిందని నామినేటెడ్ పోస్టుల వల్ల ఆ సంఘాలు స్కాములకు నిలయంగా మారాయి అన్నారు. వెంటనే ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**కొడవలూరు నవంబర్ 16 సూర్య న్యూస్** ఉద్యమకారులను పూర్తిగా తీసుకొని జీవితంలో ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు కొడవలూరు లైబ్రరీయన్ కె.రాజేశ్వరి చెప్పారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు గ్రం థాలయ ఉద్యమకారులైన శ్రీ అయ్యంకి .వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం గాడిచర్ల, ఎస్సార్ రంగనాథన్ల గురించి విద్యార్థిని విద్యా ర్థులకు వివరించారు. కొడవలూరు గురుకుల పాఠశాల








విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ కార్యదర్శులు మురళి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రోగ్రెస్ కార్డుల

# పంపిణీ చేసిన మిక్కిలినేని శివప్రసాద్

**హొళగుంద నవంబర్ 16 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యాభ్యాసం చేస్తున్న సుమారు 2000 మంది విద్యార్థులకు 25 వేల రూపాయల విలువగల విద్యార్థుల తరగతి నివేదికలు అనగా స్టూడెంట్స్ ప్రోగ్రెస్ కార్డులను పాఠశాల పూర్వ విద్యార్థి మిక్కిలినేని శివప్రసాద్ అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి మరియు ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న పూర్వ విద్యార్థి మిక్కిలినేని వెంకట శివప్రసాద్ కు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు హృదయపూర్వకంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని మరిన్ని పాఠశాల అభివృద్ధి కోసం కార్యక్రమాలను చేపడతామని పూర్వ విద్యార్థి వెంకట శివప్రసాద్ అన్నారు.



సూర్య
ఆదివారం 17 నవంబర్, 2024

### అనంత జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**అనంతపురం :** జిల్లా కేంద్ర గ్రంథాలయ అనంతపురం57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 3వ రోజు సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలోహై స్కూలు




విద్యార్థిని విద్యార్థులకు వకృత పోటీలు జూనియర్స్ విభాగము ఆరు ఏడు తరగతులకు నేటి ఆధునిక సమాజంలో గ్రంధాలయాల ఆవశ్యకత మరియు వాటి ప్రాముఖ్యత అను అంశం మీద నిర్వహించడమైనది మరియు సీనియర్స్ విభాగము 8 9 10 తరగతి లకు పోటీ పరీక్షలు గ్రంధాలయాల పాత్ర అనే అంశం మీద వకృతపు పోటీలు నిర్వహించడమైనది న్యాయ నిర్ణేతలుగా జీవి రమణ రిటైర్డ్ హెడ్ మాస్టర్, షేక్ కంబదూర్ నబి రసూల్, పి శ్రీరాములు రిటైర్డ్ టీచర్ జి మధు రిటైర్డ్ ఎంప్లాయిస్ వ్యహరించారు. సాయంత్రం 6 గంటలకు గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట అను అంశం మీద రమ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం అయినది ఇందులో వక్తలుగా డాక్టర్ కిరణ్ కుమార్ లైబ్రేరియన్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ధర్మవరం డాక్టర్ రమేష్ నారాయణ రిటైర్డ్ లెక్చరర్ ఎస్ ఎస్ బి ఎన్ కాలేజ్, వన్నూరప్ప ఆర్టిఐ చైర్మన్ పాల్గొన్నారు. తదుపరి సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించడమైనది

### జాతీయ సమైక్యతా స్ఫూర్తితో వివిధ సామాజిక కార్యక్రమాల్లో

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనాలి

**ఎన్ఐసి క్యాంపునకు వెళ్లిన ఎస్కేయు ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ**

**అనంతపురం :** జాతీయ సమైక్యతా స్ఫూర్తితో వివిధ సామాజిక కార్యక్రమాల్లో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొనాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో






గుజరాత్ రాష్ట్రంలో ఈనెల నవంబర్ 8-14 తేదీలలో 7 రోజుల పాటు పాటన్ లోని హేమచంద్రచార్య ఉత్తర గుజరాత్ యూనివ ర్సిటీలో జాతీయ సమైక్యత శిబిరం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు (5 విద్యార్థినీలు o5 విద్యార్థులు), వీరి వెంట ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో వెళ్లి వచ్చిన సందర్భంగా శనివారం నగరంలోని పార్లమెంట్ సభ్యులు కార్యాలయంలో ఎంపీని ఎన్ఎస్ఎస్ బృందం, ఎస్కేయు ఉన్నత యంత్రాంగం కలువగా, వారిని ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను అక్కడ ప్రదర్శించి, జాతీయ సమైక్యత శిబిరంలో కార్యశాలలో, శ్యాండ్ ఆర్ట్, ఫోటోగ్రఫీ నైపుణ్యం, సెల్ఫ్ డిఫెన్స్, అనేక శిక్షణ పూర్తి చేసుకుని.. రాష్ట్రానికి తిరిగి వచ్చిన విద్యార్థులను అభినందిస్తూ, జాతీయ సమైక్యతా స్ఫూర్తితో వివిధ సామాజిక కార్యక్రమాల్లో మీరు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ బృందాన్ని అక్కడికి పంపేందుకు కృషిచేసిన శ్రీకృష్ణదేవరాయ ఉన్నత అధికారులు అయిన ఎస్కేయు విసి ప్రొ.అనితా, రెక్టర్ ప్రొఫెసర్ జి.వెంకట్ నాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.రమేష్, ఎస్కేయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మురళీధర్ లను, ఈ బృందానికి నాయకత్వం వహించిన ఎన్ఎస్ఎస్ పిఒ డా.శ్రీధర్ ని ఎంపీ అభినందించారు.

## అపార్ జనరేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం :** అపార్ జనరేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అపార్ జనరేషన్ ప్రక్రియపై డిఈఓ,



డివిఈఓ, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు 10 వేల నుంచి 15 వేల వరకు అపార్ జనరేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ జనరేషన్ లో అన్ని జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో వేగంగా ప్రక్రియ జరిగేందుకు ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. అపార్ జనరేషన్ లో లేట్ బర్త్ సర్టిఫికెట్ సమస్యకు సంబంధించి నెలకొన్న సందేహాలపై డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డివిల్డిఓలకు సూచించారు. వచ్చే మంగళవారం అనంతపురం డివిజన్ పరిధిలో, బుధవారం కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో, గురువారం గుంతకల్లు డివిజన్ పరిధిలో డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అపార్ జనరేషన్ లో స్పష్టత, ఖచ్చితత్వం ముఖ్యమైనదన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఆధార్ అప్డేట్ చేసి అపార్ అప్డేట్ చేయాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ నాగరాజునాయుడు, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపీఎం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

**-లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి**

**రాప్తాడు:నవంబర్ :** సమాజంలో చదువరుల్లో పఠనాశక్తిని గ్రంథాలయాలు దోహదం చేస్తాయని లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ తదితరులు గ్రంథాలయాల స్థాపన కొరకు వాటిని అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నంలో వారి యొక్క వ్యక్తిగత ఆస్తులు సైతం పౌర గ్రంథాలయాల కోసం ఖర్చు చేసిన మహనీయులన్నారు. వారి త్యాగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.లక్ష్మన్న విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు

**అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ...ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**

**మొదలు పెట్టిన ప్రయాణాన్ని విజయం సాధించే దిశగా కృషి చేయాలి...జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్**

**అనంతపురం :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డి.యస్.సి.



(యస్.జి.టి %ఉ% స్కూల్ అసిస్టెంట్) పరీక్షల కొరకు ఉచిత శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్., తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఅనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. డీఎస్సీ కోసం నిరుద్యోగ యువత యువకుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీ అమలులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ పైన తొలి సంతకం పెట్టడం జరిగిందని తెలిపారు. యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం వెళుతున్నదని, అందులో భాగంగానే మెగా డీఎస్సీ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గ్రామ గ్రామాలలో యువతీ యువకులను కలిసి యువకులకు ఉద్యోగం లేనందువలన పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే సెక్యూరిటీ గార్డ్, వాచ్ మెన్ పనులను డిగ్రీ పీజీ చేసిన వారు చేసే పరిస్థితిలో ఉన్నారని, 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత నెల రోజులుగా ఎన్నో పెద్దపెద్ద కంపెనీలను తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టించి తద్వారా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా మొదలు పెట్టారన్నారు. ఈరోజు స్టడీ సర్కిల్ నందు ఎంపికైన అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. మీరు మీ జీవితంలో తొలిమెట్టు సాధించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉచిత శిక్షణ కార్యక్రమంలో మంచి శిక్షణ పొంది మీరు డీఎస్సీలో ఉద్యోగం సాధించాలని, మీకులను సహకారం చేసుకునే దిశగా అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టీచర్లుగా రావాలని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. గతంలో బతకలేని వారు బడిపంతులు అనేవారు కానీ, ఈరోజు బడిపంతులుగానే బతకాలనే ఆలోచన వచ్చిందన్నారు. ఈ సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అవకాశము ఒక ఉపాధ్యాయుడికి ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వం నుండి నిర్వహిస్తున్న శిక్షణా కాలంలో మీకు 1500 రూపాయలు ఇవ్వడంతో పాటు పుస్తకాలకు 1000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే కలెక్టర్ గారి చొరవతో ఈ జిల్లాకు ప్రత్యేకంగా మరియు సత్య సాయి జిల్లాకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, ఈ విధంగా ఈ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా పనిచేస్తున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందే 220 మంది కూడా ఉద్యోగులుగా చూడాలని కోరుకుంటున్నానన్నారు. అదేవిధంగా మీకు తెలిసిన వారు పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ డ్రాప్ అవుట్ అయినవారు ఉంటే డిసెంబర్ 22వ తేదీన అంబిక ఫౌండేషన్ తరపున టెక్నికల్ కు సంబంధించిన ట్రైనింగ్ ను నిర్వహించడం జరుగుతుందని, అమర్ రాజా బ్యాటరీస్ చిత్తూరు, తిరుపతిలో వారికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వారికి 13,500 జీతం మరియు భోజన వసతి సౌకర్యాలు



కల్పిస్తారని, శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత 22,000 జీతం వస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్. మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్, అనంతపురము తరఫున మెగా డి.యస్.సి., యస్.జి.టి. మరియు స్కూల్ అసిస్టెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమం బీసీ స్టడీ సర్కిల్ లో 16-11-2024 న ప్రారంభించడం జరిగిందని, ఈ శిక్షణా కాలము రెండు నెలలు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు మొత్తం 200 మందికి అనుమతి ఇవ్వడం జరిగిందని, వీరితో పాటు %ఇబా% కోటా కలిగిన వారికి కూడా అధనంగా 20 మందికి శిక్షణకు అనుమతి ఇవ్వడం జరిగిందని మొత్తం 220 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బీ.సీలకు 66 శాతం, యస్.సీలకు 20 శాతం, యస్.టిలకు 14 శాతం, %ఇబా% కు 10 శాతం కేటాయించబడినదన్నారు. ఈ శిక్షణా కాలంలో 75 శాతం హాజరు ఉన్నవారికి మాత్రమే విద్యార్థికి ఉపకార వేతనం నెలకు 1500 రూపాయలు చొప్పున చెల్లించబడు తుందన్నారు. అలాగే బుక్ గ్రాంట్ 1000 రూపాయలు ఇవ్వబడుతుందని, ప్రతిరోజు 5 సెషన్ లు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని, 90 నిమిషాలకు 600 రూపాయలు చొప్పున ఉపాధ్యాయులకు అందజేయబడుతు దన్నారు. డి.యస్.సి. యస్.జి.టి. మరియు స్కూల్ అసిస్టెంట్ శిక్షణకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ లైబ్రరీ నందు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా నుండి 269 విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, టెట్ మెరిట్ ఆధారంగా కులాలవారీగా ఎంపిక చేయడం జరిగిందని, సెకండరీ గ్రేడ్ కు 150 మందిని స్కూల్ అసిస్టెంట్ కు 50 మందిని నిబంధనల ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా ఒక మంచి పయనం మొదలు పెట్టారని, దీనిలో విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతపురంలో ఒక ట్రైనింగ్ సెంటర్ ఉండడం ఒక విశేషం అయితే గౌరవనీయులు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ గారు ఉమ్మడి జిల్లాలో ఉండడం ఇంకొక విశేషమన్నారు. జిల్లాలో బీసీ జనాభా ఎక్కువ ఉండటం వలన ఈ స్టడీ సెంటర్లో ఎక్కువ సీట్ల కొరకు నివేదికలను పంపిన వెంటనే వారు ఆమోదించారని, పెనుగొండ, సత్యసాయి జిల్లా అదనపు బ్యాచ్ మరియు సెంటర్లను ఏర్పాటు చేయడానికి మంత్రిగారు చొరవ తీసుకున్నారని చెప్పారు. అందువల్ల మంత్రి గారికి ప్రత్యేక మైన ధన్యవాదాలు జిల్లా యంత్రాంగం తరఫున తెలియజే శారు. జిల్లాలోని యువకులు మెగా డీఎస్సీ కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని, గ్రామస్థాయిలో పర్యటించి నప్పుడు యువకులను మీరు ఏం అవ్వాలి, ఏం చేస్తున్నారని



అడిగితే డిగ్రీ చేసామని, డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నామని అంటుంటారని, కావున డిఎస్సి పోస్టులు కీలకంగా మారిందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా సంతోషం కలిగించే విషయమని, అలాగే వివిధ కేటగిరీల వారీగా సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. శిక్షణ తరగతులలో పాల్గొనే యువతకు ఐదు సెషన్ లు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, మీరంతా కూడా ఒక తపస్సు లాగా ఏ రోజు ఏ క్లాసును మిస్ కాకుండా చదవాలని, అలా కాకుండా చివరి వారంలో చదివితే సరిపోతుందిలే అని అలసత్వం ప్రదర్శించకుండా చదవాలని తెలియజేశారు. ఈ పోస్టులకు వేలల్లో కాదు లక్షల్లో పోటీ ఉందని, అందులో మీకు ఉద్యోగం సాధించాలంటే కష్టపడి చదవాలన్నారు. అనంతపురంలోని స్టడీ సర్కిల్లో నేను శిక్షణ కలెక్టరుగా ఉన్నప్పుడు చాలా సమయాన్ని కేటాయించడం జరుగుతుండేదని, అప్పుడు స్టడీ సర్కిల్ లోని పిల్లలను సిబ్బం దితో మాట్లాడి కంప్యూటర్ కుర్చీలు టేబుల్లు వేయించడం జరిగిందని గుర్తు చేశారు. బోధన సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, శిక్షణ పొందుతున్న వారికి రోజుకి కనీసం ముగ్గురిని బాగా చదవలేని వారికి, రానివారికి కౌన్సిలింగ్ చేసే విధంగా చూడాలని కోర్స్ కోఆర్డినేటర్ ను ఆదేశించారు. మనం శిక్షణ ఇస్తున్న 220 మందిని చక్కని భవిష్యత్తును తీర్చిదిద్ది వారికి ఉద్యోగం అవకాశం వచ్చేలా చూడాలన్నారు. ఉద్యోగం రానివారు కూడా ఆధైర్య పడకూడదని, అలాంటి వారికి కూడా గౌరవ అనంతపురం పార్లమెంటు సభ్యులు అం బిక లక్ష్మీనారాయణ చొరవ తీసుకొని అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అంతే కాకుండా ఇక్కడ శిక్షణ కారణంగా వివిధ ఉద్యోగ పోటీ పరీక్షల నందు మీరు పాల్గొనటానికి దోహదపడుతుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్విని యోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే శిక్షణ కార్యక్ర మంలో పార్లమెంట్ సభ్యులతోపాటు శిక్షణ ప్రాంతానికి తాను కూడా రావడం జరుగుతుందని, ప్రతిరోజు విద్యార్థులు హాజరు కావాలని కాని పక్షంలో వారి స్థానంలో వేరే వారిని ఎంపిక చేసి మరొకరికి అవకాశం కల్పించడం జరుగుతుం దన్నారు. అలాగే అనంతపురం జిల్లా నందు అనంత ఆణిముత్యాలు కార్యక్రమము నిర్వహిస్తున్నామని, ఎవరికైనా చదువుకు నేందుకు ఆర్థికంగా సహాయం కావాలంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేని వారు సంబంధించిన వారి నివేదికలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని కోర్స్ కోఆర్డినేటర్ ను కోరారు. దీనిలో ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ప్రయార్టీ ప్రకారం కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నల్లమాడలో మదర్ తెరిసా అవార్డు గ్రహీతకు...

## తెలుగుదేశం నాయకులు ఘన సన్మానం

**నల్లమాడ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం నల్లమాడలో ఆర్.ఎం.పి గా వైద్య సేవ అందిస్తున్న డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు



గారికి ఇటీవలనే రాయచోటిలోని పిఆర్పి కార్యాలయంలో మదర్ తెరిసా నేషనల్ అవార్డు వరించినది. ఈ విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ మైలేశంకర్, మండల మహిళా నాయకురాలు దంపతులు పాలఅంజనమ్మ, మాజీ కండక్టర్ కిష్టప్ప తదితరులు మదర్ తెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు గారిని వారి గృహములో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, మహిళ నాయకురాలు పాల అంజనమ్మ మాజీ కండక్టర్ పాల కిష్టప్ప, కొండ్రెడ్డి బయారెడ్డి, జై శ్రీనివాసులు, డైరెక్టర్ ఎన్ నరసింహులు, బి విశ్వనాథ్, ఎస్ కేశవరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కె బి మంజునాథ్ రెడ్డి, డి సూర్యనారాయణ రెడ్డి,అనిమేటర్లు మహేంద్ర నాయక్, ఎస్ సూర్యనారాయణ రెడ్డి, డి కేశవరెడ్డి, వలం కిష్టప్ప, కే నరసింహులు, జింకల కిష్టప్ప తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## క్యాటిల్ షెడ్స్ ను పరిశీలించిన పీడీ



**కణేకల్లు:** మండలంలోని గోపులాపురం, హానకెర గ్రామ పంచాయతీలలో నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్స్ ను ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలించారు. శనివారం ఏపిడి ఆయేషా, ఏపీవో సుధాకర్ బాబుతో కలిసి గోపులాపురం, హానకెర గ్రామాలలో పర్యటించారు. పనులను త్వరగా పూర్తి చేయవలసిందిగా ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడి అసిస్టెంట్ దేవరాజ్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ వెంకటరమణ, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహచారి, హరినాథ్, సోమన్న గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ శివన్న వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.


### శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను

## విజయవంతంగా నిర్వహించాలి

**ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం :** ఈనెల 18వ తేదీన సోమవారం నిర్వహించే శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శని వారం ఈనెల 18వ తేదీన నిర్వహించే శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస విగ్రహం వద్ద మరియు కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమం సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం నిర్వహణ కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. గుత్తి రోడ్ లో





ఉన్న కనకదాస విగ్రహం వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథుల కోసం ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. స్టేజి వద్ద ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని, షామియానా వెంటనే పూర్తి చేయాలని, వెన్యూ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలని ఆదేశించారు. ముందుగానే ఏర్పాట్ల పూర్తికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.